



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 25 | శుక్రవారం 20 జూన్ 2025 | పేజీలు : 10 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## రాజ్‌భవన్ నుండి విద్యాశాఖ మంత్రి వాకౌట్

**- ఆర్ఎస్ఎస్‌కి చెందిన భారతమాత ఫొటోను గవర్నర్ రాజ్‌భవన్‌లో ప్రదర్శించడంపై ఆగ్రహం**

తిరువనంతపురం - సూర్య వాస్తవం, జూన్ 19 :



స్థానిక రాజ్‌భవన్‌లో జరిగిన అధికారిక కార్యక్రమం నుండి కేరళ విద్యాశాఖ మంత్రి వి.శివన్‌కుట్టి గురువారం వాకౌట్ చేశారు. ఆర్ఎస్ఎస్‌కి చెందిన భారతమాత ఫొటోను గవర్నర్ రాజ్‌భవన్‌లో ప్రదర్శించడంపె ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ రాష్ట్ర భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాజ్య పురస్కార అవార్డు ప్రదానోత్సవం నుండి బయటకు వచ్చిన తర్వాత శివన్ కుట్టి ఒక ప్రకటన విడుదల చేశారు. దేశభక్తి అంటే రాజ్యాంగ విలువలను, ప్రతి పౌరుడి గౌరవాన్ని కాపాడటం, భారతదేశానికి నిర్వచనమైన వైవిధ్యాన్ని

- మిగతా 2లో..

## ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతివ్వండి

- బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేశ్ భేటీ
- ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఏఐ టూల్స్ వినియోగంపై చర్చ
- నైపుణ్య శిక్షణ అంశాలు, గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఒప్పందం
- ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతుపై సమీక్ష



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, జూన్ 19 :

బ్రిటన్ మాజీ ప్రధాని, టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టీబీఐ) వ్యవస్థాపకుడు టోనీ బ్లెయిర్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో టోనీ బ్లెయిర్‌ను మంత్రి లోకేశ్ కలుసుకుని పలు అంశాలపై చర్చించారు. ఏపీ ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యావ్యవస్థలో ఏఐ టూల్స్ ను ఉపయోగించడానికి తమ సంస్థ అయిన

- మిగతా 2లో..



## రాహుల్ గాంధీకి ప్రధాని మోడి శుభాకాంక్షలు

**- రాహుల్ గాంధీ 55వ పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలపిన ప్రధాని**

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, జూన్ 19 :

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 55వ పుట్టిన రోజు సందర్భంగా ప్రధానమంత్రి మోడి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ దీర్ఘాయుష్షుతో పాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందుకోవాలని కోరుకుంటున్నానని ప్రధాని పేర్కొన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా ఇతర అగ్ర నేతలు కూడా రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారం 'ఎక్స్'లో సింగ్ ఇలా రాశారు,

- మిగతా 2లో..

## స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారమివ్వండి

- కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయతో మంత్రి లోకేశ్ భేటీ
- అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని విజ్ఞప్తి
- ఏపీని స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు చేయూత ఇవ్వాలని కోరిన లోకేశ్
- రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జిల్లాస్థాయి ఖేలో ఇండియా సెంటర్ల ఏర్పాటుకు అభ్యర్థన



అమరావతి - సూర్య వాస్తవం, జూన్ 19 :

అమరావతిలో అంతర్జాతీయ ప్రమా ణాలతో నిర్మించే స్పోర్ట్స్ సిటీ నిర్మా ణానికి సహకారం అందించాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక, ఉపాధి శాఖల మంత్రి మన్సుఖ్ మాండవీయను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. న్యూఢిల్లీలో కేంద్రమంత్రి మన్సుఖ్‌తో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... అమరావతిలో రాజధాని నిర్మాణపనులు శర వేగంగా కొనసాగుతున్నాయి, స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి

- మిగతా 2లో..

## జగన్ అనుమతులను ఉల్లంఘించారు

- ఒకప్పుడు పొట్టేళ్లు బలిచ్చేటప్పుడు 'రప్పా రప్పా' అనే వారు: సీఎం
- సత్తెనపల్లిలో జగన్ పర్యటన
- సీఎం చంద్రబాబు ఫైర్
- ఇరుకు సందుల్లో సభలు పెట్టి హింసను ప్రేరేపించారన్న చంద్రబాబు
- గంజాయి, బెట్టింగ్, రౌడీ మూకలకు విగ్రహాలు ఏర్పాటు చేస్తారా అని ప్రశ్న



అమరావతి - సూర్య వాస్తవం, జూన్ 19 :

వైసీపీ అధినేత జగన్ పల్నాడు పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పర్యటన సందర్భంగా జగన్ అనుమతులను ఉల్లంఘించారని, హింసను ప్రోత్సహించేలా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. గురువారం అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, వైసీపీ నేతల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

"పల్నాడు పర్యటనలో భాగంగా ఇరుకైన సందుల్లో సమావేశాలు నిర్వహించారు. హింసను ప్రేరేపించడమే కాకుండా, పోలీసులపైనే నిందలు మోపారు. రాష్ట్రంలో ఇటువంటి పోకడలు ఎప్పుడైనా చూశామా?" అని చంద్రబాబు ప్రశ్నించారు.

- మిగతా 2లో..



## సాక్ష్యాలు సృష్టించి మరీ తప్పుడు కేసులు : జగన్

- ఇరికించాలని అనుకుంటే ఎవరినైనా ఇరికించవచ్చు
- చెవిరెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నందిగం సురేశ్, వల్లభనేని వంశీ తదితరులపై కేసుల ప్రస్తావన
- ఇట్లాంటి వాటివల్లే నక్సలిజం పుడుతుందంటూ సంచలన వ్యాఖ్యలు

2లో

## పొగాకు కొనుగోలు కేంద్రం పునఃప్రారంభం

- మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు
- రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- టాపాకు గ్రేడ్ కు 12000, లో గ్రేట్ కు 6000 తేమ శాతం 20 కంటే తక్కువ
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



పర్చూరు - సూర్య వాస్తవం, జూన్ 19 :

రాష్ట్రంలోని రైతులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఖర్చు లేని వ్యవసాయ మార్కెట్ కమిటీలో గురువారం నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి పున: ప్రారంభించారు. అంతకుముందు రైతులకు సంఘీభావం తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ బొమ్మలు సెంటర్ మీదుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు చేరింది. కొనుగోలు కేంద్రం ప్రారంభం అనంతరం ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో వ్యవసాయ మంత్రి మాట్లాడుతూ హెచ్ డీ బర్లీ పొగాకు ను నేరుగా ప్రభుత్వ మే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేచేస్తోందని ప్రకటించిన విషయాన్ని ఎవ్వరు నమ్మలేదని తెలిపారు. కాని రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టి మార్క్ ఫెడ్

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి



## వారి మృతికి బాధ్యులెవరు ?

- జగన్ పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసిన షర్మిల
- బెట్టింగ్ లకు పాల్పడిన వారి కుటుంబాలకు పరామర్శలా అని షర్మిల ప్రశ్న

2లో

## రాజ్‌భవన్ నుండి
# విద్యాశాఖ మంత్రి వాకౌట్

(మొదటిపేజీ తరువాయి)

కాపాడటమని గవర్నర్ గుర్తుంచుకోవాలని అన్నారు. భారత జాతీయవాదం రాజ్యాంగంలో పొందుపరిచిన సమ్మిళిత, ప్రజాస్వామ్య దృక్పథంపై ఆధారపడి వుందని అన్నారు. మన గణతంత్రం బహుళత్వ, సమాఖ్య మరియు లౌకిక వాదం నుండి పుట్టిందని అన్నారు. కాషాయ జండాను పట్టుకున్న స్త్రీ ఫొటోనే దేశభక్తికి ఏకైక చిహ్నంగా పేర్కొనడం ఈ ప్రాథమిక వాస్తవికతను విస్మరిస్తుందని, దేశభక్తిని ఒకే దృక్పథం నుండి చూడాలని సూచించడం సముచితం కాదని, ఇది మన స్వాతంత్ర్య పోరాట చరిత్రను కూడా బలహీన పరుస్తుందని శివన్‌కుట్టి ఆప్రకటనలో పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ సైద్ధాంతిక అజెండాను ప్రోత్సహించేందుకు గవర్నర్ కార్యాలయాన్ని వినియోగించరాదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించిన మరుసటి రోజు ఈ ఘటన చోటుచేసుకుంది. రాజ్‌భవన్‌లో ఆర్‌ఎస్‌ఎస్‌కి సంబంధించి చిత్రాల ప్రదర్శన గురించి ఆయన ప్రస్తావించారు. ఈ నెల ప్రారంభంలోనూ వ్యవసాయ మంత్రి పి. ప్రసాద్ రాజ్‌భవన్‌లో ప్రభుత్వం నిర్వహించే పర్యావరణ దినోత్సవ వేడుకలకు హాజరుకాలేదు. రాజ్‌భవన్‌లోని సెంట్రల్ హాల్‌లో సింహంపై కాషాయ జండా పట్టుకున్న భారత మాత ఫొటోను ప్రదర్శించడాన్ని ఆయన వ్యతిరేకించారు.

## ఉన్నత విద్యలో సంస్కరణలు,
# సాంకేతిక మద్దతివ్వండి

(మొదటిపేజీ తరువాయి)

టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టీబీఐ) ద్వారా సహకరించేందుకు టోనీ బ్లెయిర్ అంగీకరించారు. ఆ మేరకు విద్యారంగంలో అధునాతన సాంకేతికతను అమలుచేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ఏపీ విద్యాశాఖ, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టీబీఐ) నడుమ 2024 డిసెంబర్ లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా టీబీఐ విజయవాడలో తమ ఎంబెడెడ్ బృందాన్ని మొహరించి రెండు ప్రధాన అంశాలపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తోంది.

అందులో 1. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యలో సంస్కరణలు 2. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్థాపన. ఏపీ విద్యాశాఖ, టీబీఐ నడుమ ఒప్పందం తర్వాత ఏ మేరకు పురోగతి సాధించారనే అంశంపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న నైపుణ్యాభివృద్ధి ఎజెండా, స్కిల్ సెన్సస్, దేశం వెలుపల యువతకు ఉపాధి వంటి అంశాల్లో టీబీఐ సాంకేతిక మద్దతుపై ఈ సమావేశంలో చర్చించారు.

గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (%+×++%) సలహా బోర్డులో చేరాల్సిందిగా టోనీ బ్లెయిర్ ను మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా ఆహ్వానించారు. నైపుణ్య శిక్షణ అంశాలు, గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ మధ్య ఒప్పందం కుదిరింది. ఆగస్టులో విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్ కు టీబీఐ భాగస్వామిగా ఉంటుందని టోనీ బ్లెయిర్ అన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి
## ప్రధాని మోడీ శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

'లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో జీవించాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా కాంగ్రెస్ నేత రాహుల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. తన ఆదర్శ సోదరుడు రాహుల్ గాంధీకి హఅదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలని పేర్కొన్నారు. తమ నేత పుట్టినరోజు సందర్భంగా %ొ% ఇండియన్ యూత్ కాంగ్రెస్ న్యూఢిల్లీలోని తల్కటోరా ఇండోర్ స్టేడియంలో ఉద్యోగ మేళాను నిర్వహిస్తోంది.

## స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి
# సహకారమివ్వండి

(మొదటిపేజీ తరువాయి)



సహకారం అందించాలని కోరారు. క్రీడల అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచస్థాయి శిక్షణ, సౌకర్యాలను కల్పించడం, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై వివిధ క్రీడావిభాగాల్లో అథ్లెట్లకు మద్దతు నివ్వడం స్పోర్ట్స్ సిటీ ప్రధాన లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ ను స్పోర్ట్స్ హబ్ గా మార్చడానికి సహకారం అందించండి. రాష్ట్రంలోని పాఠశాలలు, గ్రామ స్థాయి నుంచి క్రీడల అభివృద్ధికి చేయూతను అందించండి. కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన గుంటూరు సమీపాన నాగార్జున యూనివర్సిటీలో అథ్లెటిక్స్, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్, కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ లో హాకీ, షూటింగ్ లకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేయండి. ఖేలో ఇండియా పథకంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 39 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 341.57 కోట్లతో ఏపీ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలకు త్వరితగతిన ఆమోదం తెలపండి. తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రీజనల్ సెంటర్‌ను ఏర్పాటు చేయండి. ఖేలో ఇండియాలో భాగంగా అథ్లెటిక్స్, రెజ్లింగ్ స్టేట్ లెవల్ సెంటర్‌ను తిరుపతిలో నెలకొల్పండి. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జిల్లాస్థాయి ఖేలో ఇండియా సెంటర్లను ఏర్పాటు చేయండి. దేశవ్యాప్తంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రైల్వే స్పోర్ట్స్ కన్సెషన్ పాస్ లను మంజూరు చేయండి. ఏపీలో ఈఎస్ఐ హాస్పిటల్స్ అభివృద్ధికి సహకరించండి అని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రి మాండవీయ స్పందిస్తూ... ఏపీని స్పోర్ట్స్ హబ్ గా మార్చేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారు. ఈఎస్ఐ హాస్పిటల్స్ సేవలను మరింత విస్తృత పరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు మంత్రి లోకేశ్ అందజేశారు.

## జగన్ అనుమతులను
# ఉల్లంఘించారు

(మొదటిపేజీ తరువాయి)

"చంపండి... నరకండి అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆనందిస్తున్నారు. సమా జంలో ఇలాంటి ధోరణులు చాలా ప్రమాదకరం" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని, ఇది సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదని హితవు పలికారు. "భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుల గురించి ప్రజలు ఆలోచించాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. మీరు మారాలి, లేకపోతే ప్రజలే మిమ్మల్ని మారుస్తారు. మారితే సమాజం అంగీకరిస్తుంది. తప్పుడు పనులతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తామంటే కుదరదు" అని చంద్రబాబు స్పష్టం చేశారు. "రాజకీయం చేస్తే వదిలిపెట్టను, తాట తీస్తా" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

ఏడాది క్రితం మరణించిన నాగమల్లేశ్వర రావు కుటుంబాన్ని ఇప్పుడు పరామర్శించడాన్ని కూడా చంద్రబాబు తప్పుబట్టారు. "వైసీపీ ప్రభుత్వ హయాం లోనే నాగమల్లేశ్వరరావు చనిపోయారు. అప్పుడు అధికారంలో ఉన్నది వాళ్లే. కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే ఆ వ్యక్తి మరణించారు. వైసీపీ నేతల వాహనం ఢీకొనే ఆయన చనిపోతే అప్పుడు పట్టించుకోలేదు కానీ, ఇప్పుడు పరామర్శిస్తారా?" అని నిలదీశారు. రౌడీయిజం చేయాలంటూ అందరికీ మార్గదర్శనం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

బుధవారం సత్తెనపల్లిలో జగన్ పర్యటన సందర్భంగా జరిగిన ఘటనలను ఉద్దేశించి ముఖ్య మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. "ఒకవైపు యోగా దినోత్సవం జరుగుతుంటే, మరోవైపు 'రప్పా రప్పా' అంటూ నినాదాలు చేస్తున్నారు. ఒకప్పుడు గ్రామ దేవతలకు పొట్టేళ్లను బలి ఇచ్చేటప్పుడు 'రప్పా రప్పా' అనేవారు. ఇప్పుడు ఎవరిని నరుకుతారు? ప్రజలనా?" అంటూ పరోక్షంగా సత్తెనపల్లి ఘటనలపై ఆయన మండిపడ్డారు.

"చట్టాన్ని ఉల్లంఘించేవాళ్లను ఏమనాలి? నేరస్తులతో కలిసి రాజకీయాలు చేయాల్సిన దుస్థితి వచ్చింది. ఇష్టానుసారంగా టెర్రరిజం సృష్టిస్తే చూస్తూ ఊరుకోం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ఎవరినీ ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకోవడం లేదని ఆయన తెలిపారు.

## పొగాకు కొనుగోలు
# కేంద్రం పునఃప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

ఆధ్వర్యంలో హెచ్ డీ బర్లీ పొగాకును కొనుగోలు చేసి రైతుల కళ్లలో ఈరోజు ఆనందాన్ని నింపామని చెప్పారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో అన్ని విభాగాలు విధ్వంసం చేసిందాని విమర్శించారు. ధాన్యం రైతులకు గత ప్రభుత్వం పెట్టిన పెండింగ్ బిల్లు 1650కోట్లు ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోపు వాటిని చెల్లించిందని తెలిపారు. పండించిన పంటలకు ధరలు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులను చూసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా బాధ వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మర్చి రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. రైతుల సమస్య పరిష్కారం చేసినట్లు వెల్లడించారు. రైతులకు చెల్లించే ప్రతి పైసా నేరుగా వారి అకౌంట్లలోకి వెల్లాలని చంద్రబాబు తమకు చెప్పారని తెలపారు. అలాగే కోకో, మామిడి పంటల దిగుబడి ఈ ఏడాది అధికంగా రావడంతో వారికి రేటు లేక చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితులపై చర్చించి ప్రత్యేక నిదులను కేటాయించి వారిని ఆదుకున్న నాయకుడు సిఎం చంద్రబాబు అన్నారు. బర్లిపొగాకు కొనుగోలు విషయం సామాన్య మైన విషయం కాదని .పొగాకు కొనుగోలు సంస్థలు గత ఏడాది మంచి రేటు రావడం అధిక లాభాలు రావడంతో గ్రామ గ్రామ తిరిగి రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేసేలా బయర్స్, కంపెనీలు ప్రచారం చేసి అదిక దిగుబడులు రావడంతో పొగాకు కొనుగోలు చేయకుండా రైతులను మోసం చేసిన కంపెనీలు చేతులేత్తేశాయి చెప్పారు. దీంతో రైతులు పడుతున్న ఇబ్బందులు నష్టాలను అంచనా వేసి ప్రత్యేక నిధిని కేటాయించి ప్రభుత్వమే నేరుగా రంగంలోకి దిగి మార్క్ ఫ్రెండ్ ఆధ్వర్యంలోనే కొనుగోలు చేసేలా నేడు రాష్ట్ర చరిత్రలోనే మెట్టమొదటిసారి చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు చేసి చూపించామని మంత్రి సగర్వంగా చెప్పారు. రైతులు ఆందోళన చెందకుండా పొగాకును కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు మార్క్ఫెడ్ వారు నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఈ సందర్భంగా తెలిపారు. రైతుల వద్ద ఉన్న చివరి ఆకు వరకు పొగాకును కొనుగోలు చేస్తారని చెప్పారు. వచ్చే సంవత్సరం పొగాకు పండిస్తే రైతుల వద్ద నుండి కొనుగోలు చేసే ప్రసక్తే ఉండదని చెప్పారు. వ్యవసాయ అధికారులు సూచన మేరకు ప్రత్యామ్నాయ పండించాలని చెప్పారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ పర్చూరు ప్రాంతంలో బర్లీ పొగాకు రైతుల సమస్య తీవ్రతను గుర్తించి పరిష్కారానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా కృషి చేశారని సందర్భంగా చెప్పారు. ఎన్నడూ లేని విధంగా మార్క్ఫెడ్ ను రంగంలోకి దించి బర్లీ పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. అసాధ్యం అనుకున్న దాన్ని సుసాధ్యం చేశారు అని చెప్పారు. ఇలాంటి సమస్య భవిష్యత్తు లో రాకుండా పక్క ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. రైతులు తెచ్చిన బెళ్ల కు క్యూఆర్ కోడ్ అమలు అవుతుందని చెప్పారు. రైతులు ప్రమాణాల పాటించకుండా తీసుకువచ్చి అమ్మిన బెళ్లకు ఎవరు తీసుకొచ్చారు తెలిసిపోతుంది. రైతులు జాగ్రత్త వహించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంకటమురళి మాట్లాడుతూ బర్లీ పొగాకు కొనుగోలు మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం చరిత్రలోనే తొలిసారిగా నిలిచిపోతుందని తెలిపారు. అందుకు రైతులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చెప్పారు. మార్క్ఫెడ్ సూచించిన తేమ శాతం నిబంధనలు తప్పకుండా పాటించాలని, కొనుగోలుకు సంబంధించి రైతులకు సీఎం యాప్ లో మెసేజ్ వస్తుందని చెప్పారు. ఏ రోజు కొనుగోలుకు తీసుకు రావాల ముందుగా తెలియపరచడం జరుగుతుందన్నారు. రైతులు వివరాలు కొరకు 12 మండలాల్లో 152 రైతు సేవ కేంద్రాల్లో వివిఏలకు శిక్షణ ఇచ్చామని వారిని సంప్రదించి పొగాకును కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు. ఒకేసారి మూకమ్మడిగా కేంద్రాలకు రావద్దని సూచించారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రిని దుశ్యాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీరాల, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు యం.కొండయ్య, విజయ్ కుమార్, ఎర్రగొండపాలెం టిడిపి నాయకులు ఎరిక్షన్ బాబు, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుకురటయ్య, మార్క్ఫెడ్ ఎండి మంజీర్ జిలాని, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీరావు, సలగల రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ గుంజి వెంకటరావు, ఏఎంసీ డైరెక్టర్లు, వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## సాక్ష్యాలు సృష్టించి
## మరీ తప్పుడు కేసులు : జగన్

**అమరావతి - సూర్య వాస్తవం, జూన్ 19 :**

తన చుట్టూ ఉన్న నాయకులను తప్పుడు కేసుల్లో ఇరికించి వేధించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. వైసీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలను జైలుకు పంపడమే విధిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఈ తప్పుడు కేసులకు సంబంధించి చంద్రబాబు అనుసరిస్తున్న మోడస్ అపరెండి ఒక్కటే.. చిన్నస్థాయి వ్యక్తులను పట్టుకుని కొట్టి బెదిరించి, ప్రలోభ పెట్టి వాంగ్మూలం తీసుకోవడం, దాని ఆధారంగా నేతలను అరెస్టు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ప్రభుత్వం తమ పార్టీ నాయకులను అరెస్టు చేయడానికి, వారిపై పెట్టిన కేసులకు బలం చేకూర్చడానికి సాక్ష్యాలను సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. ఇలా సాక్ష్యాలు క్రియేట్ చేసి, తప్పుడు కేసులు పెట్టాలనుకుంటే ఎవరిపైనైనా కేసులు పెట్టవచ్చని జగన్ చెప్పారు. అయితే, ఇది దుర్మార్గమని, వ్యవస్థను భ్రష్టు పట్టించడమేనని అన్నారు. ఇలాంటి పనుల వల్లే నక్సలిజం పుట్టుకొస్తుందని జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నాయకులు, దళిత నేతలు, లాయర్లను కూటమి ప్రభుత్వం వేధిస్తోందని జగన్ మండిపడ్డారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నందిగం సురేశ్, వల్లభనేని వంశీ తదితరులపై ఇప్పటికే తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని ఆరోపించారు. మచ్చలేని ఆఫీసర్లు ఓఎస్డీ కృష్ణమోహన్, ధనుంజయ్ రెడ్డిలనూ కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని జగన్ చెప్పారు. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని, రామచంద్రారెడ్డిని ఎప్పుడెప్పుడు అరెస్టు చేయాలా అని చూస్తున్నారని తెలిపారు. ఎప్పుడో కాలేజీ రోజుల్లో రామచంద్రారెడ్డి కొట్టాడనే కోపం చంద్రబాబులో ఇంకా ఉందని, ఆ కోపంతోనే రామచంద్రారెడ్డిని వేధించేందుకు కుట్రలు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. పేర్ని నాని, కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డిలతో పాటు వారి కుటుంబాలను కూడా కూటమి ప్రభుత్వం వేధిస్తోందని జగన్ ఆరోపించారు.

## వారి మృతికి బాధ్యులెవరు ?

(మొదటిపేజీ తరువాయి)

తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. బెట్టింగ్ లకు పాల్పడి ఆత్మహత్య చేసుకున్న వాళ్ల కుటుంబాలను పరామర్శిస్తారా? అంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. బెట్టింగ్ లకు పాల్పడి, ఆత్మహత్య చేసుకున్న వాళ్లకు విగ్రహాలు కట్టడమేంటని ప్రశ్నించారు. జగన్ నిన్నటి పర్యటన కారణంగా ఇద్దరు వ్యక్తులు చనిపోయారని... వీరి మరణాలకు కారణమెవరని ప్రశ్నించారు. బల ప్రదర్శనలు చేసి ప్రాణాలు తీసే హక్కు ఎవరిచ్చారని మండిపడ్డారు. ఈ ఘటనపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ చేయాల్సింది బలప్రదర్శనలు కాదని... ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని హితవు పలికారు.

## ఇజ్రాయిల్ ఆర్మీ స్థావరాలపై ఇరాన్ దాడి..
### - పలువురికి గాయాలు

**ఇరాన్ - సూర్య వాస్తవం, జూన్ 19 :** ఇరాన్‌పై ఇజ్రాయిల్ జరిపిన దాడుల వల్ల వందలాది మంది ప్రజలు మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే ఇజ్రాయిల్ దాడులకు ఇరాన్ ప్రతీకార చర్యలకు దిగింది. తాజాగా గురువారం ఇజ్రాయిల్ ఆర్మీ స్థావరాల్ని లక్ష్యంగా చేసుకుని క్షిపణి దాడికి పాల్పడింది. దక్షిణ ఇజ్రాయిల్‌లోని నాలుగు ప్రదేశాల్లో ఇరాన్ జరిపిన క్షిపణుల దాడుల వల్ల ఇజ్రాయిల్‌కి తీవ్ర నష్టం కలిగిందని ఇరాన్ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. గురువారం జరిగిన దాడుల్లో ఇజ్రాయిల్‌లోని సోరోకా ఆసుపత్రి కూడా ఉందని మీడియా పేర్కొంది. కాగా, ప్రధానంగా దక్షిణ ఇజ్రాయిల్‌లోని ఇజ్రాయిల్ ఆర్మీ కమాండ్ అండ్ ఇంటెలిజెన్స్ ప్రధాన కార్యాలయం, ఇజ్రియల్ సిటీలో బిర్షెబాలోని గవ్ - యామ్ టెక్నాలజీ పార్క్‌లోని సైనిక నిఘా శిబిరాల్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ క్షిపణి దాడి చేసిందని ఇస్లామిక్ రిపబ్లిక్ న్యూస్ ఏజెన్సీ టెలిగ్రామ్‌లో వెల్లడించింది. అయితే ఆర్మీ ప్రధాన స్థావరాలు బిర్షెబాలోని సోరోకా ఆసుపత్రి పక్కనే ఉండడంతో ఈ దాడుల ప్రభావం ఆ ఆసుపత్రిపై కూడా పడిందని ఇరాన్ మీడియా పేర్కొంది. ఈ దాడిలో ఒక వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయని, రెండు డజన్ల మంది స్వల్పంగా గాయపడ్డారని ఇజ్రాయిల్‌కు చెందిన మాగెన్ డేవిడ్ అడోమ్ ఎమర్జన్సీ సర్వీసెస్ తెలిపింది.

## సంపాదకీయం

# వన్ నేషన్, వన్ ఎలక్షన్‌కు రోడ్ మ్యాప్

జమిలి ఎన్నికలపై వ్యవహారం మెల్లగా ముందుకు కదులుతోంది. ఇప్పటికే పార్లమెంట్ ముందుకు బిల్లు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం.. జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. సో ఇప్పుడు ఆ జేపీసీ సంప్రదింపుల్లో బిజీబిజీగా ఉంది.. ఎటు చేసి వన్ నేషన్, వన్ ఎలక్షన్ కు రోడ్ మ్యాప్ క్లియర్ చేస్తున్నట్లుగానే పరిస్థితులు చూస్తే అర్థమవుతోంది. అంతా కుదిరితే 2034 నుంచి సింగిల్ పోల్ ను వర్కవుట్ చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై పెరిగిన స్పీడ్. భారత్ లో జమిలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒకే దేశం ఒకే ఎలక్షన్.. విషయంపై మోదీ ప్రభుత్వం చాలా సీరియస్ గానే వర్కవుట్ చేస్తోంది. మాటిమాటికీ ఎన్నికలు రావడం, ఏదో ఒక రాష్ట్రంలో, ఏదో ఒక ప్రాంతంలో పోలింగ్ తో ఎలక్షన్ కోడ్ లు, అభివృద్ధి ఆగడం ఇవన్నీ సమస్యలను పెంచుతోంది. ఇదంతా కాదు.. ఒకేసారి ఎలక్షన్ జరిపేస్తే.. ఇక ఐదేళ్ల దాకా ఆ జోలికి వెళ్లే పరిస్థితి ఉండదు. పాలన సాఫీగా చేసుకోవచ్చు అన్న ఆలోచనతో కేంద్రం ఉంది. ఇప్పటికే జమిలి బిల్లును గతేడాది డిసెంబర్ లో లోక్ సభ ముందుకు తీసుకొచ్చింది. మరింత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ జేపీసీకి పీపీ చౌదరి చీఫ్ గా ఉన్నారు. ఇటీవలే ఆయన కొన్ని విషయాలు షేర్ చేయడంతో జమిలి టైం దగ్గరపడిందన్న విషయాలు బయటికొచ్చాయి. దీంతో పొలిటికల్ సర్కిల్స్ లో ఉత్కంఠ పెరుగుతోంది. ఎప్పుడూ ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు. స్వాతంత్ర్యం వచ్చాక అటు లోక్ సభకు, ఇటు రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే ప్రభుత్వాలు కూలిపోవడం, రద్దవడం వంటి చర్యలతో మొత్తం ప్రాసెస్ మారిపోయింది. ఏదో ఒక ఏడాది.. ఏదో ఒక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు చాలా కామన్ అయ్యాయి. దీంతో ఎప్పుడు చూసినా భారత్ లో ఎన్నికల వాతావరణమే కనిపిస్తోంది. ఇది టిపికల్ గా మారిపోయిందన్న వాదనలు పెరిగాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకొచ్చింది. మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటి అన్ని రాష్ట్రాల్లో పర్యటించి రాష్ట్రపతికి రిపోర్ట్ కూడా సమర్పించింది. కాబట్టి ఇదంతా ముగిసిన చరిత్ర. మరి వాట్ నెక్స్ట్? 2034లో జమిలికి ముహూర్తమన్న జేపీసీ ఛైర్మన్. 2034లో జమిలి ఎన్నికలకు దాదాపుగా ముహూర్తం ఖరారైనట్లే అని జేపీసీ ఛైర్మన్ పీపీ చౌదరి అంటున్నారు. ఈలోపు పరిష్కరించాల్సిన సమస్యలు, రాజ్యాంగ సవరణలు, రాష్ట్రపతి నోటిఫై చేయడం, రాజకీయ నిర్ణయాలు, లాజిస్టికల్ ఇష్యూస్ ఇవన్నీ ఉన్నాయి. మరోవైపు రాష్ట్రాల్లో సంప్రదింపులు కూడా జరగాల్సి ఉంది. ఇప్పటికే కోవింద్ కమిటీ సంప్రదింపులు చేసి రిపోర్ట్ ఇచ్చినా.. జేపీసీ ఆధ్వర్యంలో మరోసారి సంప్రదింపులు జరుగుతున్నాయి. నిజానికి 2034కి ముందు జమిలి ప్రణాళిక అమలు చేయాలనుకున్నారు. అయితే చాలా సవాళ్లు దాటాల్సి ఉండడంతో 2034కి షిఫ్ట్ అయింది. ఆర్టికల్ 82ం ని కలపాలన్న ప్రతిపాదన. పైగా ఈ జమిలి బిల్లు ఇంకా మార్పులు చేర్పుల దశలో ఉంది. అంతే కాదు.. ఈబిల్లులో పేర్కొన్న విషయం ప్రకారం చూస్తే రాజ్యాంగంలో ఆర్టికల్ 82ం ని కలపాలన్న ప్రతిపాదన ఉంది. కొత్తగా ఎన్నికైన లోక్‌సభ తొలి సమావేశం సందర్భంగా రాష్ట్రపతి అపాయింటెడ్ డేట్ ప్రకటించడానికి ఈ ఆర్టికల్ అనుమతిస్తుంది. కానీ ప్రస్తుత లోక్‌సభ మొదటి సమావేశం 2024లో ప్రారంభమవడంతో 2029లోనే చేయవచ్చు. రాష్ట్రపతి అపాయింటెడ్ డేట్ ప్రకటించడం కీలకం. అపాయింటెడ్ డేట్ రాష్ట్రపతి నోటిఫికేషన్ చేసిన తర్వాత, ఆ తర్వాత ఎన్నికైన రాష్ట్ర శాసనసభల పదవీకాలం 2029లో ప్రారంభమయ్యే లోక్‌సభ ఐదేళ్ల పదవీకాలానికి తగ్గట్లుగా మారుస్తారు. దీనర్థం ఏంటంటే.. అపాయింటెడ్ తేదీ తర్వాత ఎన్నికైన ఏ రాష్ట్ర అసెంబ్లీ అయినా దాని పదవీకాలం 2031 లేదా 2033లో ప్రారంభమైనా 2034 నాటికి ముగియాల్సిందే. సో ఈ మొత్తం ఎపిసోడ్ లో రాష్ట్రపతికి తదుపరి నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం 2029 లోక్‌సభ ఎన్నికల తర్వాతే వస్తుంది. అప్పటికి బిల్లు ఆమోదం పొందితే నెక్స్ట్ లోక్‌సభ 2034 వరకు కొనసాగుతుంది. 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అవసరం. అప్పుడే జమిలికి ఛాన్స్ ఉంది. అయితే ఈ వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు చట్టంగా మారాలంటే పార్లమెంట్ ఉభయ సభలు మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదించాలి. అంతటితో మ్యాటర్ ఆగదు. చట్టం అయిన తర్వాత కనీసం 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల కూడా దీన్ని ఆమోదించాలి. అయితే ఈ విషయంలో ఎన్డీఏ ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఆ పని సులువు అవుతుంది. 20 రాష్ట్రాల్లో ఎన్డీయే పార్టీలు అధికారంలో ఉంటే ఇండియా బ్లాక్ 10 చోట్ల అధికారంలో ఉంది. లోక్‌సభలో 364 సీట్లు, రాజ్యసభలో 164 సీట్లు కావాలి. ప్రస్తుతం ఔఆంకి లోక్‌సభలో 292 సీట్లు, రాజ్యసభలో 129 సీట్లు ఉన్నప్పటికీ బిల్లును ఆమోదించడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లేదు. లోక్‌సభలో 364 సీట్లు, అలాగే రాజ్యసభలో 164 సీట్లు అవసరం. కానీ ఇప్పుడు ఎన్డీఏకు ఆ బలం లేదు. దీంతో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఇండియా కూటమి పార్టీలు, అలాగే తటస్థ పార్టీల మద్దతు అవసరం. మరి అవి ఎంత వరకు సపోర్ట్ ఇస్తాయన్నది కీలకంగా మారుతోంది. జాతీయ ప్రయోజనాల గురించి ఆలోచించే పార్టీలు బిల్లుకు మద్దతు ఇస్తాయని ఎన్డీఏ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. 2027లో ఎన్నికలు జరిగితే 2032లో టెన్యూర్ ముగింపు. లోక్ సభతో పాటే ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు ఈ జమిలితో పదవీకాలానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. కానీ వెనకా ముందు ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లోనే పరిస్థితి మారబోతోంది. అంటే 2026, 2027, 2028లో జరిగే రాష్ట్రాల అసెంబ్లీలు ఐదేళ్లు ప్రశాంతంగానే ఉంటుంది. ఆ తర్వాతే కథ మారుతుంది. అంటే 2027లో అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. ఆ టెన్యూర్ 2032లో ముగుస్తుంది. అంటే 2034లో జమిలి వస్తే.. రెండేళ్లకే పదవీకాలం ముగిసిపోతుంది. అంటే 2032లో ఎలక్షన్ జరిగితే 2034లో డిజాల్వ్ కావాల్సిందే అన్న మాట. సో అక్కడ కొంచెం ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. ఇక 2033లో రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే అప్పుడు ఏం చేస్తారన్నది ఇంట్రెస్టింగ్ గా మారుతోంది. ఆపద్ధర్మ సీఎంగా ప్రకటించి ఏడాది కొనసాగిస్తారా.. లేదంటే రాష్ట్రపతి పాలన విధిస్తారా అన్నది కీలకంగా మారింది. ఎందుకంటే ఏడాది వ్యవధిలోనే రెండుసార్లు ఎన్నికలు అంటే ఖర్చు భారమే. ఓటర్లకు కూడా ఇబ్బందికరమే. యూపీ, పంజాబ్, మణిపూర్, గోవా ఎన్నికలు. 2027లో గుజరాత్, హిమాచల్, ఉత్తరాఖండ్, యూపీ, పంజాబ్, మణిపూర్, గోవాలో ఎన్నికలు ఉన్నాయి. వీటి టెన్యూర్ 2032లో ముగుస్తుంది. అంటే రెండేళ్ల కోసం మళ్లీ ఇక్కడ ఎలక్షన్ జరపాల్సి ఉంటుంది. ఇక 2028లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, తెలంగాణ, మిజోరాంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. 2033 వరకు టెన్యూర్ ఉంటుంది. ఆ తర్వాత ఈ అసెంబ్లీ పదవీకాలాన్ని ఏడాది పాటు అంటే 2034లో జరగబోయే జమిలి ఎన్నికల వరకు పొడగించే అవకాశం ఉంటుంది. ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని కంటిన్యూ చేసే ఛాన్స్ ఉంది. అసోం, కేరళ, తమిళనాడు, బెంగాల్ కు మూడేళ్ల పదవీకాలం దొరకనుంది. సో రాష్ట్రాల్లో పరిస్థితులు పూర్తిగా మారుతాయి. ఈవీఎంలు పెంచుకోవాల్సిన అవసరం. పార్లమెంటులో బిల్లును ఆమోదించడానికి విస్తృతమైన చర్చ అవసరం. రాజ్యాంగం, చట్టాలు, రూల్స్ అన్నీ ఒకే అయ్యాక అప్పుడు మరో సవాల్ మొదలువుతుంది. లాజిస్టిక్, ఆర్థిక సవాళ్లు ఎదురవుతాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల సంఖ్యను రెట్టింపు చేసుకోవాలి. అలాగే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయాలి. . జమిలితో జవాబుదారీతనం తగ్గుతుందన్న వాదన. సో ఓవరాల్ గా చూస్తే.. చిన్న, ప్రాంతీయ పార్టీలు.. జాతీయ పార్టీలతో పోటీ పడలేవని దీనివల్ల వాటి రాజకీయ ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందంటున్నారు. ఎన్నికలు తరచూ జరగడం వల్ల ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటాయని, కానీ జమిలి ఎన్నికల వల్ల ఈ జవాబుదారీతనం తగ్గుతుందని ప్రతిపక్ష పార్టీలు వాదిస్తున్నాయి. ప్రభుత్వాలు నడిపే పార్టీలకు భయం లేకుండా పోతుందంటున్నాయి. సో జమిలి బిల్లుపై ఏర్పాటైన జేపీసీ ఛైర్మన్ పీపీ చౌదరి నేతృత్వంలోని 39 మంది సభ్యుల ప్యానెల్ రాబోయే రెండున్నరేళ్లలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వెళ్లి మరింతగా సంప్రదింపులు పూర్తి చేయబోతోంది. అంటే జమిలికి వ్యతిరేకంగా ఉన్న పార్టీలను ఒప్పించే లక్ష్యంతో ఉన్నారు.

# బనకచర్ల చుట్టూ రాజకీయం

**తిరుపతి - సూర్య వాస్తవం, జూన్ 19**

బనకచర్ల ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ ప్రాజెక్టు ఆంధ్ర ప్రదేశ్‌కు జల భద్రతను ఇచ్చే కవచంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అభివర్ణిస్తుంటే, తెలంగాణకు ఈ ప్రాజెక్టు శాపమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు. గోదావరి నదిలో వృథాగా కలుస్తున్న 3 వేల టీఎంసీల వరద కలుస్తోందని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఈ మూడు వేల టీఎంసీలలో 200 టీఎంసీల వరద నీటిని కరవు పీడిత ప్రాంతం రాయలసీమతోపాటు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు తరలించడం ప్రాజెక్టు లక్ష్యం. ఇది కరవు ప్రాంతాలను సస్యశ్యామలం చేయడంతోపాటు ఏపీకి తాగునీటి కొరత తీర్చేందుకు ఉద్దేశించి ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. దాదాపు 80 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుంది. వ్యవసాయ పరంగా చూస్తే సుమారు 7.5 లక్షల నుండి 12 లక్షల ఎకరాల వరకు కొత్తగా సాగు నీరు అందించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఇది రాయలసీమకు వరప్రదాయినిగా చెప్పవచ్చు. వ్యవసాయ ఉత్పత్తులు ఈ ప్రాంతంలో గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని ఏపీ ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. దీంతో పాటు ఇప్పటికే ఉన్న 22.59 లక్షల ఎకరాల ఆయకట్టును సాగునీటిని స్థిరీకరించవచ్చు. కృష్ణా డెల్టాలో 13.08 లక్షల ఎకరాలకు, నాగార్జునసాగర్ కుడి కాలువ కింద 8 లక్షల ఎకరాలకు సాగునీటి స్థిరీకరణకు ఈ బనకచర్ల ప్రాజెక్టు ఉపయోగపడుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏపీ పారిశ్రామిక అవసరాల కోసం 20 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. ఇది పారిశ్రామిక అవసరాలను తీర్చే ప్రాజెక్టు కూడా. కొత్త పరిశ్రమలు స్థాపించేందుకు ఇది దోహదం చేస్తుంది.




సెంట్రల్ వాటర్ కమిషన్‌కు బనకచర్ల ప్రాజెక్టుపై "ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్ " ను ఏపీ ప్రభుత్వం 2025, మే 22న సమర్పించింది. దీనిపై కేంద్ర జల సంఘం దృష్టి సారించింది. దీనిపై డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ ను సమర్పించడానికి ఏపీ నీటిపారుదల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. పర్యావరణ అనుమతులు ఈ ప్రాజెక్టుకు కీలకమైనవి. ఈ క్రమంలో కేంద్ర పర్యావరణ నిపుణుల అంచనా కమిటీ జూన్ 17, 2025న సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం - పర్యావరణ ప్రభావంపై ప్రాథమికంగా చర్చించింది. ఈ ప్రాజెక్టుకు మంజూరు చేయాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది. ఈ అనుమతుల కోసం ఏపీ ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. అంతే కాకుండా, ఈ ప్రాజెక్టుకు నిధుల సమీకరణ కోసం జలహారతి కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు అనేది గోదావరి-కృష్ణా-పెన్న నదులను అనుసంధానం చేసే ప్రణాళిక. గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం ముఖ్య లక్ష్యం. మూడు దశలుగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. పోలవరం నుండి కృష్ణా నది వరకు తొలి దశగా, కృష్ణా నది నుంచి బొల్లపల్లి రిజర్వాయర్ వరకు రెండో దశగా, బొల్లపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకు మూడో దశగా నిర్మాణాన్ని చేపట్టేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇలా గోదావరి వరద జలాలను గోదావరి బేసిన్ నుంచి పెన్నా బేసిన్‌కు తరలించి రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వినియోగించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.బనకచర్ల కరువు పీడిత రాయలసీమకు పునరుజ్జీవం కల్పించే ప్రాజెక్టు.

2027 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏపీలో జలవనరులు మరింత పెరుగుతాయి. తద్వారా కలిగే నీటి సమృద్ధి వల్ల వ్యవసాయ రంగంలో ఏపీ విప్లవాత్మకమైన అభివృద్ధి సాధించే వీలుంటుంది. ఏపీ స్థూల దేశీయోత్పత్తి పెరుగుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు బలోపేతం అవుతాయి. వలసలు తగ్గి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. వ్యవసాయ రంగానికి మాత్రమే కాకుండా పారిశ్రామిక అవసరాలకు ఈ ప్రాజెక్టు నీటిని వినియోగించనున్నారు. తద్వారా పారిశ్రామిక రంగం అభివృద్ధి దిశగా పయనిస్తుంది. మొత్తం మీద ఏపీ సమగ్రాభివృద్ధికి బనకచర్ల ప్రాజెక్టు కీలకం అని చెప్పాలి.

# ఎవరికి వారే..యమునా తీరే

**తిరుపతి- సూర్య వాస్తవం, జూన్ 19**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ రాజకీయం విచిత్రంగా తయారైంది. ఓ వైపు అక్రమ అరెస్టులు, మరో వైపు ప్రభుత్వ వైఫల్యాలు అంటూ.. వైసీపీ వెన్ను పోటు పుస్తకాల అవిష్కరణ కార్యక్రమాలు చేపడుతోంది. జిల్లా మామిడి రైతుల అందోళనల్ని క్యాష్ చేసుకోవాలని ప్రయత్నిస్తున్న వారికి సొంత తప్పిదాలు నెగిటివ్ అవుతున్నాయి. ఇలాంటి పరిస్థుతుల్లో ఐక్యతా రాగం వినిపించాల్సిన ప్రతిపక్ష నేతలు .. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తూ.. క్యాడర్‌ను నిర్లక్ష్యం చేస్తుండటం.. పార్టీ శ్రేణులే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయంట. తల్లికి వందనం నిధుల విడుదలతో సర్వత్రా హర్షం. ఏడాది పాలన ముగిసిన సందర్భంగా కూటమి ప్రభుత్వం.. తల్లికి వందనం నిధులు విడుదల చేయడంతో.. సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వం ఇంటికొకరికి మాత్రమే అమ్మఒడి ద్వారా రూ.13వేలు ఇచ్చింది. అయితే కూటమి ప్రభుత్వం 13వేలు చొప్పున ఇంటిలో ఎంతమంది బడికి వెళ్ళే పిల్లలు ఉంటే అంతమందికి అందజేయడం, అది కూడా ఒకే రోజు బ్యాంకు అకౌంట్స్‌లో పడటంతో పాజిటివ్ గా మారిందని అంటున్నారు. ముఖ్యంగా జిల్లాలో మైనార్టీ కుటుంబాలకు అతి ఎక్కువ మొత్తం పడటంపై.. హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పీలేరు నియోజకవర్గం కలికిరిలో అయితే ఏకంగా ఓ మైనార్టీ కుటుంబంలో 12 మందికి అమ్మకు వందనం కింద సాయం అదింది. కిలో మామిడికి రూ.4 సబ్సిడీ ప్రకటించిన ప్రభుత్వం. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలో మామిడి పంట ఈసారి పండింది. ఏకంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో.. ఐదులక్షల టన్నుల మామిడి ఉత్పత్తి అయింది. దానికితోడు గత రెండు సంవత్సరాలుగా పల్ప్ యూనిట్లలో మామిడి గుజ్జు నిల్వ ఉంది. మామిడి అమ్మకాలకు అంతర్జాతీయంగా సమస్యలు ఉన్నాయని అంటున్నారు. గుజ్జు ఎక్కువుగా ఎగుమతి అయ్యే యూరప్ దేశాలలో యుద్ధవాతావరణం వల్ల అమ్మకాలు సాగించలేక పోతున్నట్లు అధికార యంత్రాంగం చెపుతోంది. ఈ స్థితిలో మామిడికి కిలో నాలుగు రూపాయలు చొప్పున ప్రభుత్వం సబ్సీడి ప్రకటించింది. పల్ప్ యూనిట్లు కిలో రూ.8కి కొనాలని ఆదేశం. పల్ప్ యూనిట్లు కిలో 8 రూపాయలకు కొనాలని ప్రభుత్వం అదేశించింది. అయితే పల్ప్ యూనిట్లు ఈ విషయంలో తమకు బ్యాంకు నుంచి నిధులు ఇప్పించాలని మెలిక పెట్టాయి. చివరకు అధికారులు బ్యాంకర్లతో మాట్లాడి జిల్లాలో ఉన్న మెజార్టీ పల్ప్ యూనిట్లను తిరిగి తెరిపించే లోగా రైతులు రోడ్డెక్కారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే వారికి మద్దతుగా ప్రెస్ నోట్ రిలీజ్ చేసారు. అయితే పెద్దిరెడ్డికి చెందిన పల్ప్ యూనిట్లలో.. ఎంతకు కొనుగోలు చేస్తున్నారని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. అయన యూనిట్లలో సైతం కేవలం 5-6 రూపాయలు ఇస్తున్నారని, అయన 8 రూపాయలు ఇచ్చి మాట్లాడాలని కౌంటర్ ఇస్తున్నారు. పాత పద్దతిలో కూటమి పెద్దలపై రోజా విమర్శలు. మరో వైపు మాజీ మంత్రి రోజా పదేపదే సీఎం చంద్రబాబుతో పాటు లోకేష్, పవన్ లపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ మధ్య వరుసగా లోకేష్ , చంద్రబాబులపై రోజా పాత పద్దతిలో విమర్శలు చేస్తున్నారు. లోకేష్‌ను మళ్లీ పప్పు అని సైతం విమర్శించారు. దాంతో పాటు తాజాగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లపై దిగజారుడు విమర్శలు గుప్పించారని క్యాడర్ ఫైర్ అవుతోంది. తిరుపతిలో జరిగిన మీడియా సమావేశంలో సైతం ఇదే విదంగా మాట్లాడిన రోజాపై.. తెలుగు తమ్ముళ్లు నిప్పులు చెరుగుతూ కేసులు పెట్టడానికి సిద్దమవుతున్నారు. రోజా రైతుల సమస్యల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా వ్యక్తిగతంగా విమర్శలు గుప్పిస్తుండటంపై ప్రజల్లో కూడా చర్చ జరుగుతోంది. విజిలెన్స్ నోటీసులు పట్టించుకోని చెవిరెడ్డి. మరో వైపు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యవహారం మరింత హీటెక్కింది. మద్యం స్కామ్‌తో పాటు తుడా విజిలెన్స్ విచారణ ఇప్పుడు తెరమీదకు వచ్చింది. తుడాపై జరుగుతున్న విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్‌మెంటు విచారణకు సంబంధించి తుడా మాజీ చైర్మన్‌లు అయిన చెవిరెడ్డి, అయన కూమారుడు మోహిత్ రెడ్డిలకు నోటీసులు ఇచ్చినా పట్టించుకోక పోవడంతో , విజిలెన్స్ రెండో దఫా నోటీసులు జారీ చేసింది. వ్యక్తిగత సిబ్బందిని సిట్ వేధిస్తోందని చెవిరెడ్డి విమర్శలు. మరో వైపు మద్యం కేసులో తన వ్యక్తిగత సిబ్బందిని సిట్ వేధిస్తోందని చెవిరెడ్డి విమర్శిస్తున్నారు. తాజాగా చెవిరెడ్డికి గత పది సంవత్సరాలు.. గన్ మ్యాన్ గా పనిచేసిన మదన్‌రెడ్డి డీజీపీకి రాసినట్లు చెబుతున్న లేఖ బయటకు రావడంతో.. వ్యవహారం మరింత హీట్ ఎక్కింది. తనను టార్గెట్ చేసి కావాలని కేసులో ఇరికించడానికి.. జరుగుతున్న ప్రయత్నమే ఇదని చెవిరెడ్డి చెప్పుకుంటున్నారు. దానికి విదేశాలకు వెళ్లాలనుకున్న చెవిరెడ్డిని లుక్ అవుట్ నోటీసులు ఉండటంతో.. బెంగుళూరు విమానాశ్రయంలో పోలీసులు అడ్డుకున్నట్లు తెలుస్తోంది. ఆ విషయం బయటకు పొక్కడంతో త్వరలో చెవిరెడ్డి అరెస్ట్ ఖాయమని వైసీపీ శ్రేణుల్లోనే చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారాలన్నీ చూస్తూ జిల్లాకు చెందిన పలువురు వైసీపీ సీనియర్లు బయటకు వచ్చి మాట్లాడటానికే భయపడుతుండటంతో వైసీపీ క్యాడర్ దిక్కులేకుండా తయారైందంటున్నారు.



# ఏపీలో పెరగనున్న 225 నియోజకవర్గాలు

**విజయవాడ - సూర్య వాస్తవం, జూన్ 19**

తెలుగు రాష్ట్రాల్లో(నియోజకవర్గాల సంఖ్య పెరగనుందా? పునర్విభజన కచ్చితంగా చేపడతారా? కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. నియోజకవర్గాల పెంపునకు సంబంధించి కదలిక వచ్చింది. కేంద్ర ప్రభుత్వం జన గణనకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంతో తప్పనిసరిగా నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని ప్రచారం సాగుతోంది. జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టనున్నారు. తద్వారా నియోజక వర్గాల పెంపు, రిజర్వేషన్ల కేటాయింపునకు ఈ రెండు అంశాలు దోహదపడతాయని భావిస్తున్నారు. కులగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. తరువాత పునర్విభజన ప్రక్రియ చేపట్టి 2029 ఎన్నికలకు వెళ్తారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆశావహుల్లో ఒక రకమైన ఆనందం కనిపిస్తోంది.రాష్ట్ర విభజనజరిగి 11 సంవత్సరాలు అవుతోంది. ఇప్పటికే 2014, 2019, 2024 ఎన్నికలు పూర్తయ్యాయి. అయితే రాష్ట్ర విభజన జరిగిన సమయంలోనే నియోజకవర్గాల పెంపు ఉంటుందని అంతా భావించారు. విభజన హామీల్లో సైతం నియోజకవర్గాల పెంపు విషయాన్ని ప్రస్తావించారు. అయితే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలి. పునర్విభజన చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉంది. కానీ జన గణన, కుల గణన జరగకపోవడంతో దానిపై




ముందడుగు వేయలేకపోయింది కేంద్రం. వాస్తవానికి 2011లో చివరిసారిగా జనగణన జరిగింది. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన చేపట్టాల్సి ఉంది. ఈ లెక్కన 2021లో చేపట్టాల్సిన జనగణన.. కరోనా వైరస్ కారణంగా చేపట్ట లేకపోయారు. దేశంలో వచ్చే ఏడాది రెండు విడతల్లో జనగణన చేపట్టేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీంతో తప్పనిసరిగా నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని అంచనాలు వెలువడుతున్నాయి.పునర్విభజనలో భాగంగా ఏపీలో అసెంబ్లీ సీట్లు50 వరకు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం 175 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 25 పార్లమెంట్ స్థానాలు కొనసాగుతున్నాయి. ప్రతి పార్లమెంటు స్థానంలో రెండు నియోజకవర్గాల చొప్పున పెరిగే అవకాశం ఉంది. ఈ పునర్విభజన పైనే చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. సాధారణంగా అధికార పార్టీకి పునర్విభజన అనేది ఎంతగానో ఉపయోగపడుతుంది. తమకు అనుకూలంగా పునర్విభజన చేపట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఏపీలో కూటమి పార్టీల నేతలు ఎక్కువగా పునర్విభజన పై ఆశలు పెట్టుకున్నారు. 50 అసెంబ్లీ సీట్లు పెరిగితే.. ఆశావహులకు సైతం చాలా సులువుగా సీట్లు కేటాయించవచ్చని పార్టీలు భావిస్తున్నాయి.చివరిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పట్లో కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఉండేది. రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఆ సమయంలో అధికార పార్టీకి అనుకూలంగా పునర్విభజన జరిగిందన్న కామెంట్స్ వినిపించాయి. 2009లో ఏపీలో కాంగ్రెస్ పార్టీ రెండోసారి విజయం సాధించడం వెనుక పునర్విభజన ప్రక్రియ దోహద పడిందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉండడం, కేంద్రంలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో తప్పకుండా కూటమికి అనుకూలంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశం ఉంది. అయితే 2027 ద్వితీయార్థంలో పునర్విభజన ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## రైతులను ప్రోత్సహించే ప్రభుత్వం మాది

**- ఎమ్మెల్యే సునీత**



**రాప్తాడు - సూర్యవాస్తవం, జూన్ 19:** ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు సహకారమందిస్తే ఎలాంటి పంటలనైనా పండించగలరని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ బార్హి రకం ఖర్జూరం సాగని తెలిపారు. రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన నారాయణప్ప కుటుంబ సభ్యులు సాగు చేసిన బార్హి రకం ఖార్జుర మొక్కలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఖర్జూరం పంట గురించి పంట ఏ రకం, దిగుబడులు ఎంత వస్తాయి వంటి వాటి గురించి రైతుతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. బార్హి అనేది సౌదీ అరేబియా తో ఎంఓయూ చేసుకొని ఒక మొక్కను రవాణాతో కలిపి రూ.3,600 కొనుగోలు చేసినామని రైతు తెలిపారు. ఒక ఎకరానికి 75 మొక్కలు నుంచి 100 మొక్కల వరకు నాటినామన్నారు. ఒక ఎకరానికి రూ.5.40లక్షల పెట్టుబడి వస్తుందన్నారు. 3 సంవత్సరాలకు కాపుకు వస్తుంది. ఎక్స్ పోర్ట్ ద్వారా ఒక ఎకరా పంటకు రూ.3లక్షలకు పైగా ఆదాయం వస్తుందన్నారు. ఈ సంధర్భంగా రైతు నారాయణప్ప కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సునీత అభినందించారు. ఎడారి ప్రాంతంలో పండించే పంటలను కూడా ఇక్కడ పండించడం చాలా అభినందనీయమన్నారు. ఈ రకం ఖర్జూరం తియ్యగా, మెత్తగా ఉండటం వలన మంచి గిరాకీ ఉంటుందన్నారు. రామగిరి, చెర్లోపల్లి, క్రిష్ణగిరి, పావగడ తాలూకా నాగేపల్లి దగ్గర సుమారు 4వేల ఖర్జూర మొక్కలు ఫామ్ టిస్ ఫామ్ పేరుతో సాగుచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కూడా 33శాతం సబ్సిడీ సౌకర్యం కల్పించడానికి అంగీకరించిందని వివరించారు. రైతులు సాంప్రదాయ పంటలు కాకుండా ఇలా భిన్నంగా మంచి మార్కెట్ ఉన్న పంటలను పండించాలని తెలియజేశారు.

### మున్సిపల్ స్థలాల

## కబ్జాలపై సీరియస్ యాక్షన్ తీసుకోండి

**- మున్సిపల్ అధికారుల రివ్యూలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం**
**- రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 19:** అనంతపురం నగరంలో మున్సిపల్ స్థలాల కబ్జాలపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ బాలాస్వామితో నగరంలో పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతపురం నగరంలోని రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. ఇంకా ఎక్కడెక్కడ డ్రైనేజీలు నిర్మించాలి, రోడ్లు ఎక్కడ దెబ్బతిన్నాయన్నది తెలుసుకున్నారు. వీటి నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే కొత్తగా నిర్మించాల్సిన విద్యుత్ సబ్ స్టేషన్ల కోసం స్థలాలను సేకరించాలన్నారు. మున్సిపల్ స్థలల కబ్జాలపై ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయని వాటిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఎక్కడికక్కడ బోర్డులు పెట్టి వీలైతే స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ మీద ఉదయం సాయంత్రం క్షేత్ర స్థాయిలో పరిశీలనలు ఉండాలన్నారు. రోడ్లపై చెత్తా చెదారం వేసే వారికి మొదటి సారి హెచ్చరికలు ఆ తర్వాత జరిమానాలు విధించాలన్నారు. ప్లాస్టిక్ పై ప్రస్తుతం జరుగుతున్న రైడ్స్ మీద ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే వీటిని ఇంకా విస్తృతం చేయాలన్నారు. అనంతను సుందర అనంతగా మార్చటానికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

### ఆదోని ఎమ్మెల్యే, గుడిసె కృష్ణమ్మ పై

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**- డి హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్**




**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూన్ 19:** ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, తెదేపా నాయకురాలు గుడిసె కృష్ణమ్మలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. గురుదాస్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా కూటమి నాయకులు ఆదోని మండలం దానాపురం లో సంబరాలు జరుపుకుంటూ గ్రామ నడివీధిలో గుడి దగ్గర దళిత సర్పంచ్ అయిన చంద్రశేఖర్ ను ఎమ్మెల్యే సమక్షంలోనే కులం పేరుతో అవమానపరచడం సిగ్గుచేటు అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినా నేటికీ కులం పేరుతో వివక్షత చూపడం సరైంది కాదన్నారు. గ్రామ ప్రథమ పౌరుడిని అవమానపరిచిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, తెదేపా నాయకురాలు గుడిసే కృష్ణమ్మ ల పై కేసు నమోదు చేసి, రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్ష ,కార్యదర్శులు హెచ్ రంగన్న, ఎన్ రామాంజనేయులు, నాయకులు రాజప్ప, పరశురాముడు, ఉచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# ముగిసింది పాదయాత్రే.. పోరాటం కాదు..!

**- ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేసే వరకు ఉద్యమిస్తాం - వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ**
**- పాదయాత్ర చివరి రోజు అడుగడుగునా పోలీసుల అడ్డంకులు - కళ్యాణదుర్గంలో విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్దకు వెళ్లనీయని వైనం**
**- టీ సర్కిల్ సమీపంలో పాదయాత్రను ముగించిన తలారి రంగయ్య**



**కళ్యాణదుర్గం - సూర్య వాస్తవం, జూన్ 19:** ఆర్డీటీ పరిరక్షణ కోసం మాజీ ఎంపీ తలారి రంగయ్య నాయకత్వంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో చేపట్టిన 'సేవ్ ఆర్డీటీ' పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. చివరి రోజు గురువారం కళ్యాణదుర్గం మండలం గూబనపల్లి నుంచి కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్డీటీ ఆస్పత్రి వరకు పాదయాత్ర జరగాల్సి ఉండగా పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. చివరకు ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా కళ్యాణదుర్గంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించేందుకు సైతం పోలీసులు అనుమతించలేదు. గూబనపల్లి నుంచి కళ్యాణదుర్గం శివారుకు చేరుకోగానే పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి బైపాస్ మీదుగా వెళ్లాలంటూ అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదం జరిగి కాసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ తర్వాత టీ సర్కిల్ మిట్ట సమీపంలో ప్రజలను ఉద్దేశించి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైసీపీ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, వైసీపీ నేతలు ఉమామహేశ్వర నాయుడు, తిప్పేస్వామి ప్రసంగించారు. పాదయాత్రను చివరి రోజు కూడా అడ్డుకోవడంపై వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఆర్డీటీ సంస్థ దళిత, గిరిజన, దివ్యాంగులు, పేదవర్గాలకు ఐదున్నర దశాబ్దాలుగా సేవలు అందించిందని.. అలాంటి సంస్థకు కష్టం వస్తే ప్రతి ఒక్కరూ తోడుగా నిలవాలన్నారు. కానీ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాత్రం ఆ దిశగా ఆలోచన చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు ఎంపీ, 14 ఎమ్మెల్యే స్థానాలను గెలిపిస్తే ఆర్డీటీకి వచ్చిన ఇబ్బందులను పట్టించుకోవడం లేదన్నారు. తలారి రంగయ్య పాదయాత్ర ప్రారంభించాక అధికారాన్ని అడ్డంపెట్టుకుని అనేక అవాంతరాలు సృష్టించారని, కానీ అవేవీ పాదయాత్రను అడ్డకోలేకపోయాయని గుర్తు చేశారు. రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పాదయాత్రలో భాగస్వాములై ఆర్డీటీ సంస్థ ప్రాధాన్యతను తెలియజేశారని చెప్పారు. ఆర్డీటీకి ఏడాదిగా ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యూవల్ చేయకపోవడంతో సంస్థ మనగడకు ప్రమాదం వస్తోందని.. చివరకు ఇతర దేశాల్లో సేవలు కొనసాగించుకునే ఆలోచనలు ప్రారంభం అయ్యాయన్నారు. ఐదున్నర దశాబ్దాలుగా విద్య, వైద్యపరంగా ఆర్డీటీ సేవలు అమూల్యమని చెప్పారు. కళ్యాణదుర్గం, బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆస్పత్రుల్లో ఎంతో మంది పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ప్రజల హృదయాల్లో ఆర్డీటీ నిలిచిపోయిందన్నారు. "ఏడాదిగా ఆర్డీటీ మనుగడకు ముప్పు వచ్చింది. దీని వల్ల మాంఛూ ఫెర్రర్‌కో.. అన్నే ఫెర్రర్‌కో నష్టం జరగదు. అంతిమంగా నష్టపోయేది ప్రజలే" అని చెప్పారు. ఆర్డీటీ సమస్యను కేంద్రానికి విన్నవించినా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే ప్రజలు స్వచ్ఛందంగా వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారని చెప్పారు. బీజేపీ, టీడీపీ, జనసేనకు ఓటేసి గెలిపించినా ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారన్నారు. గతంలోనే తలారి రంగయ్య ఆధ్వర్యంలో ఆర్డీటీ కోసం బైక్ ర్యాలీ చేపట్టామని, అయినా కేంద్రంలో కదలిక రాలేదన్నారు. అందుకే ఈనెల 4వ తేదీ నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజాబలంతో పాదయాత్ర కొనసాగిందన్నారు. పాదయాత్ర ప్రారంభం అవగానే "పాదయాత్ర ముగిసేలోగా ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ వస్తుంది. రంగయ్యకు, కార్యకర్తల కాళ్లకు నొప్పులు వస్తాయి" అంటూ ప్రజాప్రతినిధులు వ్యంగ్యంగా మాట్లాడారని గుర్తు చేశారు. 16 రోజులు గడిచినా అతీగతీ లేదన్నారు. పాదయాత్ర ప్రారంభం సమయంలోనే రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని కోరామని, అయినా స్పందించలేదన్నారు. విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా కళ్యాణదుర్గంలోని ఆయన విగ్రహానికి నివాళి అర్పిస్తామని కోరితే పోలీస్ దొరలు అడ్డుకున్నారని మండిపడ్డారు. శాంతిభద్రతల సమస్య రాకుండా ఊరు బయట బహిరంగ సభ పెట్టుకుంటామని చెప్పినా అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సమాంతరంగా ఆర్డీటీ సంస్థ సేవలు అందించిందని, ఏటా రూ.300 కోట్ల నిధులను ఖర్చు చేస్తోందని చెప్పారు. "55 ఏళ్లుగా ఆర్డీటీతో మనం సేవలు చేయించుకుని ఈ రోజు ఆ సంస్థకు కష్టం వస్తే ఊరుకుందామా? అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా జిల్లానే మాకు కులం.. పేదవర్గాలే మా మతం. మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మతం రంగు పూసి ఆర్డీటీని మూసివేయిస్తాం అంటే చూస్తూ ఊరుకోం. చంద్రబాబు చెబితే కేంద్రం వినదా? ప్రధాని, హోంమంత్రి పట్టించుకోరా? ఆర్డీటీ సమస్య పరిష్కారానికి సీఎం చంద్రబాబు చొరవచూపాలి. లేనిపక్షంలో వివిధ రూపాల్లో శాంతియుతమార్గంలోనే ముందుకెళ్తాం. ఈ రోజు ముగిసింది పాదయాత్ర మాత్రమే. మా పోరాటం కాదు..! కేంద్రం మెడలు వంచేలా ఆర్డీటీ కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం" అని అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు.

# ఆంధ్ర ఊటీ హార్సిలీహిల్స్‌లో ఘనంగా యోగ

**- ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగ**
**- యోగా జిల్లా ప్రజల నిత్యజీవితంలో ఒక భాగం కావాలి**
**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి, హార్సిలీ హిల్స్ - సూర్యవాస్తవం, జూన్ 19:** ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగ అని, అన్నమయ్య జిల్లాలోని ప్రతి వ్యక్తికి యోగా నిత్యజీవితంలో ఒక భాగం కావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. యోగాంధ్ర 2025 జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రముఖ పర్యాటక కేంద్రం ఆంధ్ర ఊటీ అని పిలవబడే హార్సిలీ హిల్స్‌లోని గవర్నర్ బంగ్లా సమీపంలోని పార్కులో పర్యాటకశాఖ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో, అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, జిల్లా అధికారులు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా, రాష్ట్రంలోనే ఎత్తైన ప్రాంతమైన హార్సిలీ హిల్స్‌లో దాదాపు 1000 మందితో మనం యోగ నిర్వహించడం జరిగిందని, మన జిల్లాలో ఉన్నటువంటి అత్యంత సందర్శనీయ ప్రాంతమైన హార్స్లీ హిల్స్లో యోగా కార్యక్రమం నిర్వహించడం ఆనందించదగ్గ విషయమని చెప్పారు. అన్నమయ్య జిల్లాలో మొట్టమొదటి కార్యక్రమం మదనపల్లిలో మొదలుపెట్టి చిట్టచివరి ఈవెంట్ టూరిస్ట్ ప్రాంతం ఆయన హార్సిలీ హిల్స్‌లో జరుపుకుంటున్నామని, 21 వ తారీకు రాయచోటిలో 5000 మందితో నిర్వహిస్తూనే మన జిల్లా వ్యాప్తంగా అన్ని హ్యాబిటేషన్స్, అన్ని గ్రామాల్లో ఈనెల 21వ తారీకు ప్రత్యక్షంగా యోగ నిర్వహించబోతున్నామని ఆరోజు వైజాగ్‌లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా అక్కడ ఐదు లక్షల మంది రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మందితో మనం యోగ నిర్వహించి, మన దేశం ప్రపంచానికి అందించినటువంటి అత్యంత ప్రాచీన మైన ఈ యోగా యొక్క ప్రాముఖ్యతని తెలియజేస్తూ ప్రపంచ రికార్డును స్థాపించబోతున్నా మన్నారు. ప్రజల నిత్యజీవితంలో యోగ ను భాగస్వామ్యం చేసుకోవాలని దాని ద్వారా శారీరక మానసిక, ఆధ్యాత్మిక పరిణితి సాధించవచ్చన్నారు. ఇందులో భాగంగా మొదట ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై విద్యార్థి కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బి కొత్తకోట, లావణ్య డాన్స్ అకాడమీ మదనపల్లి, తదితరులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం యోగా శిక్షకుల ఆధ్వర్యంలో దాదాపు 45 నిమిషాలు పాల్గొన్న వారందరూ యోగాసనాలు వేయడం జరిగింది. ఈ యోగ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ జిల్లా ఉన్నతాధికారులు,యోగా గురువులకు, ఉద్యోగులకు, మండలం మొత్తం నుంచి వచ్చినటువంటి ఆయా గ్రామాల ప్రజలకి, ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఏడి సర్వేయర్ భరత్ కుమార్, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, జి ఎస్ డబ్ల్యు ఎస్ లక్ష్మీపతి, తాసిల్దార్ భావజాన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంఈ ఓ రెడ్డి శేఖర్, మండల అధికారులు, డిఆర్డిఏ వెలుగు మహిళా సమాఖ్యలు, సంఘ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని పిఎండిఎస్ విధానంలో సాగు చేయాలి

**- జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్వీ ప్రవీణ్ కుమార్**



**సిద్దవటం - సూర్యవాస్తవం, జూన్ 19:** ప్రకృతి వ్యవసాయాన్ని పిఎండిఎస్ విధానంలో సాగు చేయాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్వీ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సిద్దవటం మండలం టక్కోలు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్వీ ప్రవీణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నవధాన్య విత్తనాలను పిఎండిఎస్ విధానంలో సాగు చేయడం జరిగిందన్నారు. బీజామృతం తయారీ విధానం, నిమ్మకాయల సుమలత ఇంటి దగ్గర రైతులకు ప్రాక్టికల్‌గా వివరించడం జరిగిందన్నారు. మంగనవాండ్ల పల్లిలో అన్నం శివారెడ్డి పిఎండిఎస్ పొలాన్ని పరిశీలించామన్నారు. అలాగే మాచుపల్లి గ్రామంలో పెసల నారాయణ రెడ్డి, పెసల క్రిష్టారెడ్డి పొలాలలో పిఎండిఎస్ నవధాన్య సాగును సిబ్బంది తో కలిసి సందర్శించడం జరిగిందన్నారు. రసాయనిక ఎరువులు పురుగు మందులు వాడటం వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయి భూసారం క్షీణిస్తోందన్నారు. కావున ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబించాలన్నారు. బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజ మాట్లాడుతూ చిరు ధాన్యాలు సాగు చేస్తూ ఆహారపు అలవాట్లు మార్చుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిరుధాన్యాలు సాగు కు లక్ష్యాలను నిర్దేశించడం జరిగింది. జొన్న, సజ్జ, రాగి, కొర్రలు, అండు కొర్రలు వంటి చిరు ధాన్యాలు విస్తృతంగా సాగు చేయాలని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కృషి చేయాలని సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు. నవధాన్య సాగు వల్ల 365 రోజులు పంటలు పండించే అవకాశం ఉందని తద్వారా భూమి లోపలి పొరల్లోని జీవవైవిధ్యం కాపాడుకొని సుస్థిర భూసార వృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## 21న పీటీసీ మైదానంలో యోగా

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 19:** అనంతపురం, జూన్ 19 : ఈ నెల 21 న పిటిసి గ్రౌండ్‌లో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు పకడబందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం ఆర్డిఓ కేశవులు నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఈ బి. దేవి, డిఎస్పి శ్రీనివాసరావులతో కలిసి ఈ నెల 21 జిల్లా కేంద్రంలో పిటిసి గ్రౌండులో యోగా నిర్వహించే పిటిసి గ్రౌండును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఈ నెల 21 న దేశవ్యాప్తంగా 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవ ఉత్సవాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని పిటిసి గ్రౌండ్‌లో 5 వేల మందితో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యోగ కార్యక్రమంలో పాల్గొనే యోగాసనాలు చేసే వారికి యోగాసనాలు చేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్డీఓ, డి యం హెచ్ఓ ను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట డిఎస్పి లు, అర్బన్ తహశీల్దార్ హరి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తిరుమలలో భక్తుల సౌకర్యార్థం

## ఏపీఎస్ ఆర్టీసీ ఉచిత బస్సులు

**- ప్రారంభించిన అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి**



**తిరుమల - సూర్య వాస్తవం, జూన్ 19:** తిరుమలలో భక్తులను ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత సర్వీసును అందుబాటులోకి తీసుకొచ్చినట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు. తిరుమలలోని అశ్విని ఆసుపత్రి సర్కిల్ వద్ద గురువారం ఉదయం ఆర్టీసీ బస్సుల ఉచిత ట్రిప్పులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలలో ప్రైవేట్ వాహనాలు భక్తుల నుండి వసూలు చేస్తున్న అధిక ఛార్జీలను అరికట్టడంతో పాటు కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా తిప్పాలని ఏపీఎస్ ఆర్టీసీని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ అధికారులు త్వరితగతిన బస్సులను ఉచితంగా తిప్పేందుకు ముందుకు రావడంతో కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుమలలో శ్రీవారి ధర్మ రథాలు తిరిగే మార్గంలోనే ఈ బస్సులు తిరుగుతూ ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి భక్తులను ఉచితంగా చేరవేస్తాయని చెప్పారు. ఈ ఉచిత ట్రిప్పుల ద్వారా భక్తులకు, ఆర్టీసీకి అదనపు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే టీటీడీ శ్రీవారి ధర్మ రథాల ద్వారా తిరుమలలో ప్రతిరోజూ 300 ట్రిప్పులను తిప్పుతోందని చెప్పారు. ఆర్టీసీ బస్సులు తోడవ్వడంతో అదనంగా 80 ట్రిప్పులు తిప్పేందుకు అవకాశం ఏర్పడిందని తెలిపారు. ప్రతి రెండు నిమిషాలకు బస్సులు అందుబాటులోకి రావడంతో ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతమవ్వడంతో పాటు బహుముఖ ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. భక్తులు బస్టాండ్ వద్దకు రాకుండా తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో ఈ ఆర్టీసీ బస్సులను ఎక్కడం ద్వారా నేరుగా తిరుపతికి వెళ్లేందుకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. తిరుమలలో ఏ ప్రాంతంలో బస్సు ఎక్కినా తిరుమల నుండి తిరుపతికి మాత్రమే ఛార్జీలు ఉంటాయని, ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా ఉచితంగా ఈ సర్వీసులను భక్తులు వినియోగించు కోవాలని ఆయన భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పైడి చంద్రశేఖర్, టీటీడీ ట్రాన్స్ పోర్ట్ జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఈవో లోకనాథం, తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి వెంకటరావు, డిప్యూటీ సీటీఎం విశ్వనాథ్, డిప్యూటీ సీఎంఈ బాలాజీ, అలిపిరి డిపో మేనేజర్ శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### జీకేపల్లి పీహెచ్‌సీలో

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం

**- వైద్యాధికారి డాక్టర్ సి.లావణ్య**



**తిరుపతి - సూర్య వాస్తవం, జూన్ 19:** టీటీడీ కి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో జికె పల్లి పిహెచ్ సి పరిధిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభమైనట్టు వైద్యాధికారి డాక్టర్ సి.లావణ్య తెలిపారు. ఇందులో భాగంగా గురువారం పెట్లూరు గ్రామంలో పింక్ బస్ ద్వారా ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించినట్టు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. అదేవిధంగా, చెన్నూరు పిహెచ్ సి పరిధిలోని మిట్ట ఆత్మకూరు గ్రామంలో పింక్ బస్ ద్వారా ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించినట్టు వైద్యాధికారి డాక్టర్ జ్యోతి తెలియజేశారు.

**పింక్ బస్సుల క్యాంపులు జరిగే ప్రదేశాలు:** జూన్ 20న చెలికంపాడు, ఉప్పరపల్లి, జూన్ 23న వల్లివేడు, యాతలూరు, స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ చైతన్య భాను, సర్పంచులు జి.సక్కుబాయమ్మ, శ్రీశబరి, కార్యదర్శి ఇ.రాజేశ్వరి, స్థానిక నాయకులు బాబు నాయుడు, మధురెడ్డి, పెంచలయ్య, సూపర్వైజర్ కస్తూరి బాయి, సిహెచ్ వోలు ఆర్.మేఘన, సి.భావన, ఏఎన్ఎం పి.సిద్ధమ్మ, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### జగన్.. నీలా..

# దొంగ డిగ్రీలతో నారా లోకేష్ రాలేదు

**- జగన్ పై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం**
**- నగరంలో మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలకు 120 ట్యాబ్‌ల పంపిణీ**
**- ఎంపీ అంబికా, కమిషనర్ బాలాస్వామి**
**- తల్లికి వందనం పై విమర్శల మీద తీవ్రంగా స్పందించిన దగ్గుపాటి**





**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 19:** వైసీపీ అధినేత జగన్ రెడ్డి లా మంత్రి నారా లోకేష్ దొంగ డిగ్రీలతోనూ, పదో తరగతిలో కాపీలు కొట్టి రాలేదని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. అనంతపురం నగరంలో మెప్మా ఆధ్వర్యంలో ఇవాళ ఆర్పీలకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మెప్మా అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 720 మంది ఆర్పి లకు ట్యాబ్ లు మంజూరు కాగా అనంతపురం నగరంలో 120 మందికి ఇవాళ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో మహిళలు అడుగు బయట పెట్టాలంటేనే భయపడే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ఈరోజు వారు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే అది సీఎం చంద్రబాబు వలనేనన్నారు. మెప్మాలో ఆర్పీలు గతంలో అన్ని మాన్యువల్ గా తమ పని చేసేవారని ఇప్పుడు ట్యాబ్ ల ద్వారా డిజిటలైజేషన్ అవుతుందని, పని వేగవంతంగా, సులభంగా మారుతుందన్నారు. ఒక్కో ట్యాబ్ 30 వేల రూపాయల ఖరీదు చేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. ప్రతి ఇంట్లో ఒక్క ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని మహిళలు కూడా ఎంటర్ ప్రెన్యూర్ గా మారాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. మరోవైపు తల్లికి వందనం పథకం ద్వారా ఈరోజు ప్రతి ఇంట్లో సంతోషం కనిపిస్తోందన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా.. అందరికీ 15వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. అయితే మంత్రి నారా లోకేష్ పిల్లల నుంచి 2వేల తీసుకుంటున్నారంటూ వైసీపీ విమర్శలు చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. జగన్ రెడ్డి చేసినట్టుగా అందరూ చేస్తారనుకోవద్దన్నారు. మంత్రి నారా లోకేష్ ఒక క్రమశిక్షణ కల్గిన కుటుంబం నుంచి వచ్చారని.. ఆయనకు నీలాగా అవినీతి చేయాల్సిన అవసరం లేదన్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో చదివి.. ఎంతో క్రమ శిక్షణతో రాజకీయాలు చేస్తున్నారన్నారు. కేవలం పాఠశాల అభివృద్ధి కోసం మాత్రమే 2వేల రూపాయలు తీసుకుంటున్నారని... ఈ పథకం పై విమర్శలు చేస్తే మహిళలే తగిన సమాధానం చెబుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి విశ్వజ్యోతి, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, నాగసుధ, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి తొండపునాటి రమేష్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ మోహన్, టిడిపి నాయకులు దాడి మల్లికార్జున, ముస్తాక్, సికిందర్, బండి కాశీ విశ్వనాథ్, రూపనగుడి రవి రాయల్, సుంకన్న, బెస్త పవన్ కుమార్, సరిపుటి శ్రీకాంత్, డాక్టర్ హరి తదితరులు పాల్గొన్నారు.

### మహిళల సమస్యల పరిష్కారానికి

# జాతీయ మహిళా కమిషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

**- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**
**- మహిళల ప్రతి సమస్యను పర్సనల్‌గా తీసుకొని మహిళా కమిషన్ న్యాయం చూపుతుంది**
**- ఎస్పీ హర్షవర్ధన్ రాజు**




**తిరుపతి - సూర్య వాస్తవం, జూన్ 19:** జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు మహిళల భద్రత, వారి హక్కుల ను కాపాడటం గురించి మాట్లాడుతూ..మహిళలు రక్షణ వారి హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందని, మహిళల రక్షణ కోసం 24 గంటలు మహిళా కమిషన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. బాధితులు ఏ సమయంలోనైనా తమకు ఫిర్యాదు చేయవచ్చని తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ లైన్, మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు. జిల్లాలో మహిళలకు సంబంధించిన కేసును పరిష్కరించడానికి ఈరోజు సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. వరకట్నం, సైబర్ నేరాలు, లైంగిక నేరాలు, ఆర్థిక సమస్యలు వంటి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలోనే మహిళలకు సంబంధించిన చాలా కేసులు పెండింగ్లో ఉన్నాయని త్వరితగతిన వాటిపైన కూడా యాక్షన్ తీసుకొని తొందరగా పరిష్కారం చూపుతామని తెలిపారు. తిరుపతి జిల్లా కు సంభందించి చాలా కేసు లు వచ్చాయనీ వాటికి కూడా వెంటనే పరిష్కరిస్తాం అని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళ ల కు సంభందించిన సమస్యలను పరిష్కరించే దిశగా ఈరోజు జాతీయ మహిళా కమిషన్ జిల్లాకు రావడం జరిగింది తెలిపారు. 8 జిల్లాలకు గ్రీవెన్స్ కు సంబంధించిన మహిళా జన్ సున్వై ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చిన ప్రతి సమస్యలను మహిళా కమిషన్ వారి సమస్యలను విని అక్కడికక్కడే విని ప్రతి కేసుకు సంబంధించిన పురోగతి వివరాలను తెలుసుకొని న్యాయం జరిగేలా చూస్తారని తెలిపారు.

జిల్లాలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి మహిళా కమిషన్ అప్పటికప్పుడే స్పందిస్తుందని అన్నారు. మహిళలు తమ సమస్యలను ఏ సమయంలో అయినా హెల్ప్ లైన్/ మెయిల్ ద్వారా తెలపవచ్చని, ఈ విషయంలో జిల్లా యంత్రాంగం తరపున అడ్మినిస్ట్రేషన్, పోలీస్ శాఖ టేక్ అప్ చేసి విచారణ చేయడం జరుగుతుందని అందరికీ తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల రక్షణ కోసం, మరియు వారి సమస్యలను చెప్పుకోవడానికి ఇది ఒక మంచి వేదిక అని తెలిపారు. కమిషన్ ముందే కంటే కూడా మహిళా శిశు సంక్షేమ శాఖ వారి దృష్టికి వచ్చిన కేసులను విచారణ చేపట్టి వాటిని పరిష్కరించిన యెడల చాలా కేసులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ఇక్కడికి వచ్చిన ప్రతి మహిళ కూడా తమ సమస్యలకు సంభందించిన గ్రీవెన్స్ లను మహిళా కమిషన్ కు తెలుప వచ్చు అని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ.. మహిళలకు సంబం ధించిన ప్రతి సమస్యను పర్సనల్‌గా తీసుకొని పరిష్కారం చూపేలా మహిళా కమిషన్ కృషి చేస్తుందని తెలిపారు. కంప్లైంట్ చేసిన వారు, రెస్పాండెన్స్ వారి సమస్యలను నేరుగా తెలుపవచ్చు అన్నారు. జాతీయ కమిషన్, బృందం సమస్యలను విని ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎలా సమస్యలను పరిష్కరించాలి అనే దిశగా అర్జీల దారులకు పరిష్కారం చూపుతారని అలాగే వారికి తొందరగా న్యాయం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తిరుపతి , చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంత పురం, మకడప జిల్లాల పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోఖాయ బేగం మెంబర్, అడ్వకేట్ లు కంచి శ్యామల, కోమలాదేవి శారద, నేశమ చౌదరి, చంద్రశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి వసంత బాయి, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# సఖీ కేంద్రంలో మహిళల సంక్షేమంపై అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశం**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 19 :** జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు ఆములు చేస్తుందని వీటి పై మహిళలకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. అనంతపురంలోని ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆవరణలో జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖీ కేంద్రం(వన్ స్టాప్ సెంటర్)ను జిల్లా మహిళ శిశు అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నాగమణి, జీజీహెచ్ ఆర్.ఎం.ఓ ఓ డాక్టర్ హేమలత, అర్బన్ తహశీల్దార్ హరితో కలసి సఖీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు ఆములు చేస్తుందని వీటి పై మహిళలకు పూర్తి అవగాహన కల్పించాలని పి డి ని ఆదేశించారు. వన్ స్టాప్ సెంటర్ (సఖీ కేంద్రం) లో ప్రతి నెల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, చట్ట ప్రకారంగా సఖీ కేంద్రంలో ఉన్న సిబ్బంది పనిచేయలని ఆదేశించారు. సఖీ కేంద్రంలో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, సఖీ కేంద్రానికి ఎలాంటి సమస్యలతో వచ్చే మహిళలకు సఖీ కేంద్రం ద్వారా ఎలాంటి సేవలు అందింస్తున్నారని, సమస్యలతో సఖీ కేంద్రానికి వచ్చిన వారి పూర్తి వివరాలు, వారికి ఎలాంటి సలహాలు అందజేస్తున్నారు, సఖీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సేవలకు సంబంధించి నమోదు చేసిన రిజిస్ట్రార్లు ను పరిశీలించారు. చెక్ లిస్ట్, ఫైల్స్ మెయింటైన్స్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. 24 గంటలు సఖీ కేంద్రంలో సేవలు అందుబాటులో ఉంటాయని, సఖీ కేంద్రానికి సమస్యలతో వచ్చే మహిళలకు కౌన్సిలింగ్, వైద్యసేవలు, న్యాయ సలహాలు, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి, ఆపద నుండి ఆదుకోవడం, రక్షణ కల్పించడం వంటి అంశాలపై సమస్యలతో వచ్చిన మహిళలకు సేవలు అందించడం జరుగుతుందని, 2006 నుండి జిల్లా లో గృహ హింస చట్టం క్రింద 1914 కేసులు నమోదు చేయడం జరిగిందని, అందులో 1290 కేసులు పరిష్కరం చేయడం జరిగిందని, 592 కేసులు కోర్టు విచారణలో ఉన్నాయని, 32 కేసులు రక్షణ అధికారి విచారణలో ఉన్నాయని సఖి కేంద్ర మేనేజర్ శాంతామణి కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఆర్.ఎం.ఓ పద్మజ, డీసీపీఓ మంజునాథ్, మహిళా ఎస్సై భారతి పాల్గొన్నారు.

# బేపారి బషీర్‌ఖాన్‌ను పరామర్శించిన సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి - సూర్య వాస్తవం, జూన్ 19:** రాయచోటి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సంఘసంస్కర్త, సీనియర్ రాజకీయ నేత హాజీ బేపారి బషీర్ ఖాన్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలిసి వారింటి కెళ్ళి పరామర్శించి వారి కుమారుడు బేపారి మహమ్మద్‌తో ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని, త్వరలోనే పూర్తి స్థాయిలో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో టిడిపి మైనార్టీ నాయకుడు మయాన ఇర్షాద్ ఖాన్, టిడిపి నాయ కులు సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, అఫ్రోజ్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.



## 'మీ ఇంటికి మీ ఎమ్మెల్యే' లో కందికుంట వెంకటప్రసాద్



**గాండ్లపెంట- సూర్య వాస్తవం, జూన్ 19:** కదిరి నియోజకవర్గంలోని ప్రతిష్టాత్మకంగా మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని కరణం వారి పల్లి, ఉప్పర వాండ్లపల్లి, రెడ్డివారి పల్లి ప్రాంతాలలో కదిరి నియోజకవర్గశాసనభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆయన సందర్శించి తల్లికి వందనం కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రుల ఖాతాల్లోకి దాదాపు పదివేల కోట్ల పైచిలుకు మొత్తాన్ని జమ చేయడం ద్వారా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల కుటుంబాల్లో హర్షాతిరేకాలు మిన్నటినాయని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజే యగా ఈ విషయంపై స్పందించిన శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రకటించిన తల్లికి వందనం కార్యక్రమం అనుకున్న సమయానికి విద్యార్థిని విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి జమ చేయడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సంతోషాలతో ,రెట్టింపు ఉత్సాహంతో కుటుంబ ప్రభుత్వం ఉండగా గత ముఖ్యమంత్రి శవ రాజకీయాలకు నాంది పలుకుతూ , ప్రభుత్వ పథకాలు ప్రజల్లో మమేకమై ప్రజలందరూ సంతోషంగా ఉన్న సమయంలో ప్రజల దారిని మళ్లించే విధంగా సైకో యీజాన్ని ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. రానున్న సూపర్ సిక్స్ పథకాలలో ప్రభుత్వం ప్రకటించిన విధంగా లబ్ధిదారులకు నేరుగా చేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు, పాఠ్యపుస్తకాలలో ప్రభుత్వ బడులూ ప్రైవేటు బడులకు దీటుగా ఉంటాయని సరైన సమయానికి విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాం లను అందజేశారు మహత్తరమైన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన టువంటి రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్లపెంట మండలం ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, తెదేపా కన్వీనర్ కొండయ్య, గాండ్లపెంట తెలుగుదేశం నాయకులు సయ్యద్ జక్రియ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య విద్యాసంస్థను సీజ్ చేయాలి

### - ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి




**పత్తికొండ టౌన్- సూర్య వాస్తవం, జూన్ 19:** విజయవాడ శ్రీ చైతన్య విద్యా సంస్థకు ఆర్ఐఓ వస్తారని తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీ చైతన్ చేస్తున్న ఫీజుల దోపిడీ పుస్తకాల వ్యాపారాన్ని ఆర్ఐఓకి చూపించడానికి అక్కడికి చేరుకోవడం జరిగింది. దీనిని ప్రశ్నించిన ఏఐఎస్ఎఫ్ నాయకుల పైన శ్రీ చైతన్య విద్యా సంస్థ యజమాన్యం పిలిపించి దాడి చేయించడం చాలా దుర్మార్గమైనది చర్య ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ ఆరోపించారు స్కూలు ముందర ధర్నా నిర్వహించడం ముఖ్య ఉద్దేశం పాఠశాలలో ఫీజులు అడ్మిషన్ డొనేషన్ల పేరుతో లక్షల రూపాయలు, దోచుకుంటున్నారు. అదేవిధంగా బయట 300కు దొరికేటువంటి పాఠ్యపుస్తకాలను శ్రీ చైతన్య విద్యాసంస్థలు వేల రూపాయలకు అమ్ముకుంటున్నారు. ఇది తెలిసినా కూడా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం చాలా సిగ్గుచేటు అయిన విషయం. స్కూల్లో యూనిఫామ్, బుక్స్ పేర్లతో అక్రమంగా దోచుకుంటున్నారని ప్రశ్నించిన వ్యాయాస నాయకులపై విజయవాడలో పోలీసులు దాడి చేయడం కేసులు పెట్టడం అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్నటువంటి కట్టాలని ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు రమేష్ ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి వినోద్ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అల్తాఫ్ ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఏఐఎస్ఎఫ్ పట్టణ పెద్దయ్య ఏఐవైఎఫ్ నాయకులు మోహన్ నజీర్

## గురుకుల పాఠశాలలో నూతన బోర్ ఏర్పాటు



**రాయచోటి - సూర్య వాస్తవం, జూన్ 19 :** సందేపల్లి మండలంలోని నారాయణరెడ్డి గ్రామం, ఎర్రగుంట్లలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పరిష్కారంగా నూతన బోర్‌ను గురువారం రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు, టీడీపీ నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థుల నుంచి వచ్చిన వినతిని స్వీకరించిన ఆయన, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచన మేరకు తక్షణమే చర్య తీసుకుని కొత్త బోర్ వేయించి, విద్యార్థుల నీటి అవసరాలను తీర్చారు. టీడీపీ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం పట్ల ఎప్పుడూ బాధ్యతతో ఉండే అంశాన్ని మరోసారి నిరూపించిందన్నారు. నీటి సమస్యను తీర్చినందుకు విద్యార్థులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ హర్షం వ్యక్తం చేశారు.

## తోతాపురి మామిడి రైతులకు

# తక్కువ ధర చెల్లిస్తే చర్యలు తప్పవు

- రైతులకు తక్కువ ధర చెల్లిస్తున్న ఇద్దరు రాంపుదారులపై కేసు పెట్టించిన కలెక్టర్
- అన్ని రాంపుల వద్ద విఆర్ఓలను, పోలీస్ కానిస్టేబుళ్లను ఉంచండి
- మామిడిరైతులకు ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 0877 22360007నకు ఫోన్ చేయండి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్



**దామల్ చెరువు - సూర్య వాస్తవం, జూన్ 19:** తోతాపురి మామిడి రైతులకు తక్కువ ధర చెల్లించే రాంపు దారులపై కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ రాంపు దారులను హెచ్చరించారు. గురువారం సాయంత్రం దామల్ చెరువు వద్ద గల రాంపులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాంపుల వద్ద ఉన్న రైతులతో ర్యాంపుదారులు చెల్లిస్తున్న ధరలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. రాంపుదారులు తమ వద్ద నుంచి కేజీ మూడు రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు వెంటనే రైతుల వద్ద ఫిర్యాదు తీసుకొని రాంపుదారులపై పోలీస్ కేసు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అక్కడే ఉన్న సి ఐ ని ఆదేశించారు.అంతేకాక తానే దగ్గరుండి ఫిర్యాదును రాయించి జిల్లా కలెక్టర్ రైతులతో సంతకం చేయించారు. వెంటనే సోలాపూర్ రాంపుదారిపై దారునిపై చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని ఆదేశించారు. ఇకపై ఏ ర్యాంపుదారుడు కూడా కనీసం నాలుగు రూపాయలు కి తగ్గకుండా తోతాపురి మామిడి కాయలను కొనుగోలు చేయాలని అలా చేయకుంటే వారి రాంపులను సీజ్ చేసి కేసులు బుక్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రాంపు వద్ద విఆర్వోలను పోలీస్ కానిస్టేబుల్ ను తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులకు తక్కువ ధర చెల్లించకుండా చూడాలన్నారు.అనంతరం దామల చెరువులోని జిఎస్‌కేసిఎంఎన్ రాంపును పరిశీలించారు. అక్కడే ఉన్న రైతులు రాంపుదారుడు కొంతమంది ట్రేడర్స్ తో కలిసి సిండికేట్ గా మారి టన్నుకు 25 కేజీలచొప్పున సూట్ ను కూడా రైతుల వద్ద నుంచి వసూలు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎవరు కూడా రైతుల నుంచి సూట్ ను వసూలు చేయరాదని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రాంపు నుండి నేటి ఉదయంమామిడికాయలను తోలిన రైతు ఎం భాస్కర్ రెడ్డితో జిల్లా కలెక్టర్ ఫోన్ లో మాట్లాడి ఏ ధరకు మామిడికాయలను అందజేశారు తెలుపమని కోరగా వారు కేజీ మూడు రూపాయలు చొప్పున మామిడికాయలను అమ్మడం జరిగిందని కలెక్టర్ కు తెలిపారు.వెంటనే జిఎస్‌కేసిఎంఎన్ రాంపు యజమానిపై కూడా జిల్లా కలెక్టర్ కేసును నమోదు చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి చివరి మామిడికాయ వరకు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు కేజీకి నాలుగు రూపాయలు చొప్పున సబ్సిడీని అందజేస్తుందని ఆ మొత్తాలను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేస్తుందన్నారు. ఎక్కడ కూడా ప్రభుత్వం ఎకరాల పరిమితి విధించలేదని, రైతుల వద్ద ఎంత పంట ఉంటే అంత పంటను జిల్లాలోని పల్ప్ ఇండస్ట్రీలకు అందించవచ్చని తెలిపారు. తోతాపూరి మామిడికాయ రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 0877 2236007 నకు ఫోన్ చేసి తెలపాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. అంతకుముందు పాకాల మండలం, రామిరెడ్డి ఇండ్లు గ్రామం, ఉప్పరపల్లి గ్రామపంచాయతీలోని సుప్రీం క్వాలిటీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు అక్కడే ఉన్న రైతుల తో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ? అవుతోందా అని ఆరా తీశారు ముందుగా వచ్చిన వారికి ముందుగా టోకెన్ జారీ చేయాలని అలాగే వారి పేరు వారి ఊరు వారి ఫోన్ నెంబర్ తదితర వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా చూడాలని ఉద్యాన మన సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు అక్కడే ఉన్న కంప్యూటర్లో నమోదు చేసిన రైతుల వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథరామి రెడ్డి,పాకాల తహసిల్దార్ సంతోష్ సాయి, హార్టికల్చర్ అధికారి శైలజ, తదితరులు పాల్గొన్నారు.



## తల్లికి వందనంతో

# విద్యార్థుల కుటుంబాల్లో రెట్టింపు సంతోషం

**కదిరి - సూర్య వాస్తవం, జూన్ 19:** పట్టణంలోని వీవర్స్ కాలనీలో మున్సిపల్ హై స్కూల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లల చదువుల నిమిత్తం ప్రారంభించినటువంటి తల్లికి వందనం పథకానికి కృతజ్ఞతగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణదల పవన్ కళ్యాణ్, కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ చిత్రపటాలకు గురువారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్ జానికి బాయ్ ఆధ్వర్యంలో, పిల్లలు వారి తల్లులు పాలాభిషేక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ కె.ఎస్ దిల్షాదున్నిసా బహవుద్దీన్, వైస్ చైర్మన్లు శ్సేగు సుధారాణి బాబయ్య, రాజశేఖర్ ఆచారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కె ఎస్ దిల్షాదున్నిసా బహవుద్దీన్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో 67 లక్షల మంది పిల్లల తల్లుల ఖాతాలో దాదాపు పదివేలకోట్ల పైచిలుకు రూపాయల డబ్బును వారి ఖాతాలో జమ చేసి పిల్లల జీవితాలలో వెలుగు నింపే కార్యక్రమం తల్లికి వందన కార్యక్రమని దీనిని సద్వినియోగం చేసుకొని, మీ పిల్లలందరినీ డాక్టర్లలు, ఇంజినీర్లు, లాయర్లలు తయారు చేసే దానికి ఉన్నత చదువులు చదివించాలని, వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని దృఢ సంకల్పంతో కదిరి పట్టణంలో అదే విధంగా ఈ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని, ముఖ్య మంత్రి సహాయ సహకారాలతో పాఠశాలలో మౌలిక వస్తువులు కల్పించి పాఠశాల ప్రారంభం రోజే పిల్లలకు యూనిఫాం, బుక్కులు పంపిణీ చేయడానికి అదేశించిన రాష్ట్ర



విద్యా శాఖ మంత్రులు నారా లోకేష్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలన్నిటిని అమలు చేసి ప్రజల మొన్న లలను పొందుతారని తద్వారా ఈ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ప్రజల కళ్ళల్లో ఆనందం చూడాలని ఆకాంక్షిస్తు న్నారని, అటువంటి ముఖ్యమంత్రికి మీ చల్లని దీవెనలు, సహ కారాలు ఇవ్వాలని అదే విధంగా కదిరి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నటువంటి దర్శనీకుడు మనందరి నాయకులు శాసనసభ్యులు కందికుంట కు సహకరించి మరింత ఉత్సాహంతో పనిచేసే దానికి మీ చల్లని దీవెనలు ఇవ్వాలని కోరారు. అదే విధంగా కదిరి మున్సిపాలిటీలో రెండు మాత్రమే ఉన్న ఉన్నత పాఠశాలలను ఈ విద్యా సంవత్సరం మరి ఐదు పాఠశాలలను ఉన్నత పాఠశాల లుగా మంజూరు చేయడానికి సహకరించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసు కుంటున్న. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కె ఎస్ బహవుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు బొబ్బిలి రవి, రమణా నాయుడు, ఉట్టి ఓం ప్రకాష్,మురళి, కె కిష్టప్ప, స్థానిక నాయకులు నరసింహులు, శ్రీరాములు, కృష్ణ, మాజీ కౌన్సిలర్లు హుస్సేన్ భాష, మునిరత్నం, గంగిశెట్టి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్‌ను నియమించండి

### - సిపిఐ డిమాండ్



**తాడిపత్రి - సూర్య వాస్తవం, జూన్ 19:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నార్పల మండలి సమితి ఆధ్వర్యంలో నార్పల మండలానికి తహశీల్దార్ లేనందున స్కూల్ పిల్లలకు ఇక్కట్లు తప్పడం లేదని, తహశీల్దారుని ఏర్పాటు చేయాలని మండల కార్యదర్శి సాకే.గంగాధర్ అన్నారు. నార్పల మండలంలో తహశీల్దార్‌ని ప్రభుత్వం నియమించకపోవడం దారుణం అన్నారు. మండల వ్యాప్తంగా స్కూల్ పిల్లలును స్కూల్‌లలో చేర్పించడానికి పిల్లల తల్లి దండ్రులు వారి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. కానీ పిల్లలును స్కూల్‌లలో జాయిన్ చేయా లంటే క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు కావాలని సంబంధిత స్కూళ్ల ప్రిన్సిపాల్ హెడ్మాస్టర్లు తల్లి దండ్రులకు చెప్పడంతో స్కూల్ పిల్లలు వారి తల్లిదండ్రులు సచివాలయాల చుట్టూ. తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కానీ నార్పల మండలంలో తహశీల్దార్ లేనందున స్కూల్ పిల్లలు వారి తల్లిదండ్రులు ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం తహశీల్దార్ ఎప్పుడు వస్తారని ఎదురు చూస్తున్నారు. కావున ప్రభుత్వ అధికారులు వెంటనే నార్పల మండలానికి తాసిల్దారు నియమించి స్కూల్ పిల్లల తల్లిదండ్రుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పత్తికొండటౌన్ - సూర్య వాస్తవం, జూన్ 19 :** పత్తికొండ నియోజకవర్గం నియోజకవర్గంలోని పత్తికొండ మద్దికేర తుగ్గలి క్రిష్ణగిరి వెల్దుర్తి మండలాలకు చెందిన పలువురికి ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పత్తికొండలో తన క్యాంప్ కార్యాలయంలో 28 మంది లబ్దిదారులకు 24లక్షల 19వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ కుమార్, ముఖ్యమంత్రి చంద్రబాబుకుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాళ్లు అనారోగ్యానికి గురైతే ముఖ్యమంత్రి చంద్రబాబు అండగా నిలుస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో 98,50,000 పైగా ఇలాంటి సాయం అందిందన్నారు.

# ప్రపంచానికి చెప్పాల్సిన కథ 'కుబేర'



ధనుష్, నాగార్జున, రష్మిక కాంబోలో 'కుబేర'ని తెరకెక్కించిన శేఖర్ కమ్ముల సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలు మాట్లాడారు. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. కథాపరంగా తెలుగు, తమిళ భాషల్లో ఎలాంటి మార్పులు చేయలేదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 'ప్రపంచంలో బాగా డబ్బున్న వ్యక్తికి, ఏమీ లేని పేదవాడికి మధ్య జరిగే పోరాటాన్ని తెరపై చూపాలని అనిపిం చింది. ఇది చాలా పెద్ద పాయింట్. కథగా చెప్పడం కష్టం. దాన్ని జాగ్రత్తగా రాసుకొని తెరకెక్కించాను. ఒక్కమాటలో చెప్పాలంటే బిలియనీర్ వర్సెస్ బెగ్గర్ కథే 'కుబేర'. లవ్‌స్టోరీ, లీడర్ లాంటి సినిమాలు తెరకెక్కించాను. కానీ, ఇలాంటి కథను ప్రపంచానికి చెప్పాల్సిన అవసరం ఉందనిపించింది. దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఇందులో రెండు ప్రపంచాలను చూపించాం. ఇది చూశాక అందరిలో మార్పు వస్తుంది. పొలిటికల్ యాంగిల్ ఉంటుంది. కానీ, సందర్భానికి అనుగుణంగా అలాంటి సన్నివేశాలు ఉంటాయి.

ఎక్కువగా అయితే ఉండవు. కొన్ని పాత్రలు నాగార్జున మాత్రమే చేయాలి. కథ రాసుకునే సమయంలోనే ఆ పాత్రకు నాగార్జున అయితే బాగుంటుందని అనుకున్నాను. ఆయన్ని ఎన్నో పాత్రల్లో చూశాం. ఇందులో కొత్తగా కనిపిస్తారు. సినిమా చూశాక ధనుష్ మాత్రమే ఇలాంటి పాత్రను చేయగలరని అందరికీ తెలుస్తుంది. అద్భుతంగా నటించారు. మరొకరిని ఆ పాత్రలో ఊహించలేం. ఇలాంటి కథను అంగీక రించడమే గొప్ప విషయం. చాలా కష్టపడ్డారు. నేను ఎప్పుడూ నా మార్క్ చూపించాలని అనుకోను. ఇది లవ్‌స్టోరీ కాదు. సినిమా చూడగానే అందరూ ఆశ్చర్యపోతారు. గతంలో సినిమాల కంటే ఇది పదిరెట్లు గొప్పగా ఉంటుంది. దేవీశ్రీ ప్రసాద్ మంచి సంగీతం అందించారు. ఆయనతో వర్క్ చేయడం ఎప్పటికీ మర్చిపోలేను. ధనుష్ ఎంత పెద్ద డైలాగు అయినా నేర్చుకుంటాడు. సింగిల్ టేక్‌లో చెప్పేస్తాడు. గొప్ప నటుడు. ఈ సినిమా షూటింగ్ ఎక్కువగా ముంబయిలో చేశాం. అది కష్టంగా అనిపించింది. అక్కడ రద్దీ ఎక్కువ. ఒకప్రదేశం నుంచి మరోదగ్గరికి వెళ్లాలంటే చాలాసేపు పడుతుంది. అక్కడ పర్మిషన్ దొరకడం కూడా కష్టమే. ఈ సినిమాలో ఎక్కువ మంది స్టార్స్ ఉన్నారు. అందుకే కొంచెం ఎక్కువ సమయం పట్టింది. వాళ్ల షెడ్యూల్స్ ప్రకారం మార్పులు చేసుకుంటూ చేశాను. కథ పరంగా ముంబయిలోనే లొకేషన్స్ సరిపోతాయని అని పించింది. అందుకే అక్కడ ఎక్కువ భాగం చిత్రీకరించాను. నేనెప్పుడూ సింపుల్‌గా ఉంటాను. సినిమాలు కూడా అలానే తీశాను. నాకున్న ఆర్థిక పరిస్థితి, నా బ్యాక్‌గ్రౌండ్ అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని తీస్తాను. ఒకప్పుడు స్నేహితులందరి దగ్గర డబ్బులు తీసుకొని సినిమాలు తీసేవాడిని. ఆరోజులు ఇంకా గుర్తే. కాకపోతే ఎప్పుడూ ఎదురుదెబ్బలు తగల్లేదు. అది నా అదృ ష్టం. ఆడియన్స్ ఎంతో అభిమానం చూపించారు. వారందరికీ కృతజ్ఞతలు. ఈ స్థాయికి వచ్చిన జర్నీ తలచుకుంటే ఒక్కోసారి భావోద్వేగానికి గురవుతాను. నేనెప్పుడూ ఏదీ ఆశించలేదు. సినిమాల విషయంలో కూడా లాభాల్లో నాకు ఇంత పర్సంటేజ్ కావాలి అని ఎప్పుడూ అడగను. నా రెమ్యు నరేషన్ తీసుకుంటానంతే. దాని వల్ల చాలా నష్టపోయాను. అయినా నాకు ఏ విషయంలోనూ బాధలేదు. అన్నిటికంటే ఆడియన్స్ ప్రేమ ముఖ్యం' అన్నారు.

# భారీ ట్రైన్ యాక్షన్ షూటింగ్ లో 'పెద్ది'



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే చిత్రం యూనిట్, విలేజ్ బ్యాక్ డ్రాప్ లో ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్లో కీలక సన్నివేశాలతో పాటు ఓ భారీ యాక్షన్ బ్లాక్‌ను పూర్తి చేసింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన మ్యాసీవ్ సెట్లో భారత సినిమా చరిత్రలో ఎన్నడూ లేనంత అద్భు తమైన యాక్షన్ సన్నివేశం చిత్రీకరణ జరుగుతోంది.

ఇది ఇండియన్ యాక్షన్ సినిమాల ప్రమాణాలను పెంచేలా ఉన్న హై-ఆక్టేన్, హై బడ్జెట్‌తో రూపొందిస్తున్న ట్రైన్ ఎపిసోడ్. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా అద్భుతంగా సెట్స్ ని డిజైన్ చేశారు. ఈ ట్రైన్ స్టంట్ కోసం రూపొందించిన సెట్స్ కన్నులకు పండుగగా ఉండబోతున్నాయి. ఈ ఎపిసోడ్‌లో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే అత్యంత రిస్కీ స్టంట్స్ చేస్తున్నారు. ఈ యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగనుంది. పుష్ప 2 వంటి చిత్రాల్లో తన వర్కింగ్ స్టయిల్ తో ఆకట్టుకున్న నబాకాంత్ మాస్టర్ ఈ యాక్షన్ సీక్వెన్స్‌కు కొరియోగ్రఫీ వహిస్తున్నారు. పెద్ది ఐకానిక్ క్రికెట్ షాట్ కి ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం పలు హై-ప్రొఫైల్ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్న ఆయన, ఈ చిత్రంలోనే అత్యంత భారీగా రూపుదిద్దుకున్న యాక్షన్ ఎపిసోడ్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ మైండ్-బ్లోయింగ్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో మేజర్ హైలైట్‌గా వుండబోతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రానికి స్టార్ డివోపీ ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న నవీన్ నూలి ఎడిటర్. వినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ చేశారు. ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

**తారాగణం:** రామ్ చరణ్, జాన్వి కపూర్, శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, **సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం:** బుచ్చి బాబు సానా, **సమర్పణ:** మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, **బ్యానర్:** వృద్ధి సినిమాస్, **నిర్మాత:** వెంకట సతీష్ కిలారు, **సంగీతం:** రెహమాన్, రత్నవేలు, **ప్రొడక్షన్ డిజైన్:** అవినాష్ కొల్లా, **ఎడిటర్:** నవీన్ నూలి, **ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:** ప్రవీణ్ కుమార్, **మార్కెటింగ్:** ఫస్ట్ షో, **పీఆర్వో:** వంశీ శేఖర్

## తమ్ముడు' చిత్రానికి డబ్బింగ్ పూర్తి చేసుకున్న లయ



యంగ్ హీరో నితిన్ కథా నాయకుడిగా నటిస్తున్న ఎమోషనల్ యాక్షన్ డ్రామా 'తమ్ముడు'. శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ద్వారా ప్రముఖ నటి లయ వెండితెరపైకి రీఎంట్రీ ఇస్తున్నారు. తాజాగా, ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ పనులను లయ పూర్తి చేసినట్లు చిత్రబృందం గురువారం ప్రకటించింది. ఈ చిత్రం జులై 4న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమాలో లయ 'ఝాన్సీ కిరణ్మయి' అనే పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలియ జేస్తూ, నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ పెట్టింది. "డైనమిక్ పాత్ర అయిన ఝాన్సీ కిరణ్మయి వెనుక ఉన్న శక్తివంతమైన వాయిస్. నటి లయ తమ్ముడు చిత్రంలో తన రీఎంట్రీ పాత్రకు డబ్బింగ్ పూర్తి చేశారు. 'తమ్ముడు' సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ నెల ఆరంభంలో విడుదలైన టీజర్, సినిమాపై అంచనాలను మరింత పెంచింది. టీజర్ ప్రకారం, ఈ సినిమాలో నితిన్ ఒక శిక్షణ పొందిన విలుకారుడిగా నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఇచ్చిన మాట నిల బెట్టుకోవాలను కునే తన సోదరి కోసం పోరాడే తమ్ముడి కథే ఈ సినిమా అని అర్థమవుతోంది.



# నాల్గో స్థానంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్

- రాహుల్, జడేజాపై అదనపు భారం
- 3వ స్థానంపై రాని స్పష్టత
- వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఉద్ఘాటన



**లండన్:** టీమిండియా నయా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాల్గో స్థానంలో బ్యాటింగ్‌కు దిగుతాడని వికెట్ కీపర్ రిషబ్ పంత్ అభిప్రాయపడ్డాడు. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లి సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పిన నేపథ్యంలో మిడిలార్డర్‌లో బ్యాటింగ్ భారాన్ని మోయాల్సిన బాధ్యత శుభ్‌మన్‌పై పడిందని తెలిపాడు. తాను మాత్రం 5వ స్థానంలోనే బ్యాటింగ్‌కు వస్తానని, కానీ 3వ స్థానంలో ఎవరు బ్యాటింగ్‌కు దిగుతారనే దానిపై ఇంకా స్పష్టత రాలేదన్నాడు. గతంలో కోహ్లి 4వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి 7,564 పరుగులు చేసిన విషయాన్ని పంత్ బుధవారం జరిగిన మీడియా సమావేశంలో తెలిపాడు. అలాగే ప్లేయింగ్ ఎలెవెన్‌ను సెలెక్షన్ కమిటీ గురువారం ప్రకటించే ఛాన్స్ ఉందని, ఆ తర్వాత ఎవరెవరు ఏ ఏ స్థానాల్లో బ్యాటింగ్‌కు దిగుతారనే అంశం స్పష్టమౌతుందన్నాడు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ లేకుండా టీమిండియా తొలిసారి విదేశాల్లో టెస్ట్ సిరీస్‌కు వెళ్లిందని, దీంతో రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ బ్యాటింగ్ బాధ్యతలు తమ భుజాలపై వేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నాడు. అలాగే ఇంగ్లండ్‌లో మొదటిసారి క్రికెట్ ఆడనున్న యశస్వి జైస్వాల్, 2017లో చివరిసారిగా టెస్ట్ మ్యాచ్ ఆడిన కరుణ్ నాయర్ అదనపు బాధ్యతలను మోయాల్సి ఉంటుంది. ఇక టీమిండియా జట్టు సోమవారం నుంచి లీడ్స్‌లో, ఇంగ్లండ్ జట్టు హెడింగ్లీలో శిక్షణ సెషన్ నిర్వహిస్తున్నాయి. అయితే గత రెండు దశాబ్దాలుగా భారత్ ఇక్కడ పెద్దగా టెస్ట్ మ్యాచ్‌లు ఆడలేదు. ఇదే తొలిసారి. టీమిండియా 37వ టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపికైన విషయం తెలిసిందే. భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య శుక్రవారం నుంచి తొలిటెస్ట్ ప్రారంభం కానుంది.

**కెప్టెన్ రాణిస్తేనే:** ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌తో సారథ్య బాధ్యతలు చేపడుతున్న శుభ్‌మన్ గిల్ పైనే ఇప్పుడు అందరి దృష్టి నెలకొనింది. అటు కెప్టెన్‌గానూ.. ఇటు బ్యాటర్‌గానూ అతడు ఎలా రాణిస్తాడోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ జట్టు శుభ్‌మన్ గిల్‌నే టార్గెట్ చేసుకుంటుందని ఆ జట్టు మాజీ ఆటగాడు నిక్ నైట్ హెచ్చరించాడు. స్వదేశంలో శుభ్‌మన్ గిల్ బాగానే రాణించినప్పటికీ.. విదేశాల్లో మాత్రం అతడి ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదని చెప్పాలి. విదేశాల్లో ఆడిన 15 మ్యాచ్‌ల్లో అతడు 27.53 సగటుతో 716 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక సెంచరీ ఉంది. అదే సొంత గడ్డపై 17 మ్యాచ్‌ల్లో 42 సగటుతో 1,177 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ జట్టు శుభ్‌మన్ గిల్‌ను లక్ష్యంగా చేసుకుంటుందని నిక్ పేర్కొన్నాడు. "శుభ్‌మన్ గిల్‌కు ఇది పెద్ద సిరీస్ అవుతుంది. నేను అతడికి పెద్ద అభిమానిని. అండర్-19 వరల్డ్ కప్ నుంచి అతడి ఆటను చూస్తున్నాను. అతడు గొప్ప ప్రదర్శన చేస్తాడని అప్పుడే అనుకున్నాను" అని నిక్ కొనియాడాడు. గిల్ బ్యాటింగ్‌లో టెక్నిక్‌ను మరింత మెరుగుపర్చుకోవాలని.. ఆతిథ్య జట్టు ఇంగ్లండ్ దానిపైనే ఫోకస్ చేసే అవకాశముందని సూచించాడు.

**పేసర్లకు అనుకూలం:** పిచ్ తొలిరోజు పేసర్లకు అనుకూలించడం ఖాయమని లీడ్స్ గ్రౌండ్స్ హెడ్ రిచర్డ్ రాబిన్సన్ వివరించాడు. 'ఇక్కడ అసాధారణంగా పొడి వాతావరణం వల్ల మంచి సర్ఫేస్ ఉన్న పిచ్ ఉండొచ్చు. ఇంగ్లండ్ టీమ్ కూడా ఇలాంటి ఉపరితలం ఉండే పిచ్‌నే కోరుకుంటోంది. తొలి రోజున పిచ్ ఫాస్ట్ బౌలర్లకు సహాయపడుతుంది. ఈ తర్వాత వేడి కారణంగా క్రమంగా ఫ్లాట్‌గా మారొచ్చు. ఇంగ్లండ్ బజ్‌బాల్ క్రికెట్‌కు సరిపోవడమే కాకుండా.. అంతగా అనుభవం లేని టీమిండియా బ్యాటింగ్ లైనప్‌కు పరీక్ష పెట్టొచ్చు' అని పేర్కొన్నాడు. గతంలో ఎప్పుడైనా సరే ఈ మైదానంలో టెస్ట్ సిరీస్ మధ్యలోని మ్యాచ్‌లను నిర్వహించేవారు. కానీ ఈసారి మొదటి మ్యాచ్‌తో సిరీస్ ఇక్కడే ప్రారంభం కాబోతోంది.

**జట్టును ప్రకటించిన ఇంగ్లండ్:** భారత్‌తో రేపటినుంచి ప్రారంభమయ్యే తొలిటెస్ట్‌కు ఇంగ్లండ్ జట్టు రెండ్రోజుల ముందే తుది జట్టును ప్రకటించింది. 21ఏళ్ల యువ ఆల్‌రౌండర్ జాకోబ్ బేథెల్‌ను ప్రక్కన పెట్టిన ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు.. స్టార్ బ్యాటర్ ఓలీ పోప్‌కు చోటు కల్పించింది. అతడు 3వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగనున్నట్లు, ఆ తర్వాత 4వ స్థానంలో సీనియర్ బ్యాటర్ రూట్ క్రీజ్‌లోకి వస్తాడని పేర్కొంది. కెప్టెన్‌గా బెన్ స్టోక్స్, వికెట్ కీపర్‌గా జామీ స్మిత్ బాధ్యతలు నిర్వర్తించనున్నట్లు ఇసిబి పేర్కొంది.

**తొలిటెస్ట్‌కు ఇంగ్లండ్ జట్టు :** స్టోక్స్(కెప్టెన్), క్రాలే, డకెట్, పోప్, రూట్, బ్రూక్, స్మిత్(వికెట్ కీపర్), వోక్స్, కర్సే, టోంగే, బషీర్.



# కరుణ్ నాయర్‌కు గాయం

**- రేపు ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ ప్రారంభం**

**లీడ్స్:** భారత క్రికెట్ జట్టు బ్యాట్స్ మెన్ కరుణ్ నాయర్ శిక్షణ సమయంలో గాయపడ్డాడు. భారత్, ఇంగ్లాండ్ మధ్య శుక్రవారం టెస్ట్ సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ వార్త క్రికెట్ అభిమానులను ఆందోళనకు గురి చేస్తుంది. శిక్షణ సమయంలో ప్రసీద్ కృష్ణ వేసిన బంతి గాయపరచిందని నివేదికలు చెబుతున్నాయి. పేస్ బౌలర్ ప్రసీద్ కృష్ణ నెట్స్‌లో శిక్షణ పొందుతున్న సమయంలో వేసిన బంతి కరుణ్ పక్కటెముకలను తాకింది.

అయితే, గాయం తీవ్రంగా లేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఫిజియోథెరపీ, ఇతర పరీక్షలు చేయించుకున్న తర్వాత అతని ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా ఉందని నివేదిక చెబుతోంది. 2017 తర్వాత కరుణ్ ఆడుతున్న తొలి మ్యాచ్ ఇది. దేశీయ క్రికెట్ లో కరుణ్ మంచి ప్రదర్శన భారత జట్టుకు మార్గం సుగమం చేసింది. కరుణ్ 2016 లో ఇంగ్లాండ్ తో జరిగిన అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్ లో అరంగేట్రం చేశాడు. టెస్ట్ క్రికెట్ లో ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండవ భారత ఆటగాడు కరుణ్. కరుణ్ 2013 ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, 2014లో రాజస్థాన్ రాయల్స్, 2016లో ఢిల్లీ డేర్ డెవిల్స్ తరుపున ఆడాడు.

# నవోదయం 2.0ను పకడ్బందీగా అమలు చేయాలి

**- డిప్యూటీ కమిషనర్ జయరాజ్**



**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 19 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం టు ఓ కార్యక్రమంలో పకడ్బందీగా అమలు చేయాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్ సూచించారు. గురువారం మదనపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్, జిల్లా సూపరింటెంట్ మధుసూదన్ ఆధ్వర్యంలో నవోదయం 2.0 మార్గదర్శకాలను సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాను నాటుసారా రహితంగా మార్చేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిఘా చర్యలు పటిష్టం చేస్తూ, ప్రత్యామ్ మాయ జీవనోపాధి కల్పనపై సిబ్బందితో చర్చించారు. పాత నేరస్తులు అనుమానితులపై బైండోవర్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. బెల్లం సరఫరాదారులపై నిఘా ఏర్పాటు చేయడం, గతంలో సారావిక్రయాలు జరిగిన ప్రాంతాలను ఏ బీ సీ కేటగిరీలుగా గుర్తించి నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, నాటు సారా పట్టుబడిన కేసుల్లో పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టి, తయారీ నుంచి విక్రయం వరకు ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేయాలన్నారు. అవసరమైతే పీడీ యాక్టు నమోదు చేయడానికి కూడా సిద్ధంగా ఉండాలని సూచించారు. నవోదయం 2.0 మదనపల్లి డివిజన్లో మంచి పురోగతి సాధించడం అభినందనీయమన్నారు. నవోదయం ప్రారంభమైనప్పటి నుంచి మదనపల్లి డివిజన్లో 184 కేసులు నమోదు చేసి, 144 మంది ముద్దాయిలను అరెస్ట్ చేశామన్నారు. 1047 లీటర్ల నాటుసారా, 420 కిలోల బెల్లం, 7 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే 34,635 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. మదనపల్లి డివిజన్ పరిధిలోని 58 ఐడీ (ఇల్లీగల్ డిస్టిలేషన్) గ్రామాలుగా గుర్తిం చిన వాటిలో 32 గ్రామాలను నాటుసారా రహిత గ్రామాలుగా ప్రకటించారు. 450 మందిని బైండోవర్ చేశారు. బైండోవర్ అయిన వారిలో 35 మంది నిబంధనలను ఉల్లంఘించగా, వారి వద్ద నుంచి రూ. 1,90,000ను ప్రభుత్వానికి జమ చేశారు. పకడ్బందీ చర్యలతో అన్నమయ్య జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యం నెరవేరుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై, సమాచారాన్ని అందించి, జిల్లాను నాటుసారా రహితంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అడిషనల్ సూపరిండెంట్ జోగేంద్ర, మదనపల్లి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ భీమ లింగ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగ

**- యోగా జిల్లా ప్రజల నిత్యజీవితంలో ఒక భాగం కావాలి**
**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**
**- ఆంధ్ర ఊటీ హార్సిలీ హిల్స్‌లో ఘనంగా యోగా కార్యక్రమం**



**మదనపల్లి- సూర్య వాస్తవం, జూన్ 19:** ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగ అని, అన్నమయ్య జిల్లాలోని ప్రతి వ్యక్తికి యోగా నిత్య జీవితంలో ఒక భాగం కావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామ కూరి పేర్కొన్నారు. యోగాంధ్ర 2025 జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ప్రముఖ పర్యాటక కేంద్రం ఆంధ్ర ఊటీ అని పిలవబడే హార్సిలీ హిల్స్ లోని గవర్నర్ బంగ్లా సమీపంలోని పార్కులో పర్యాటక శాఖ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, జిల్లా అధికారులు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మరియు రాష్ట్రంలోనే ఎత్తైన ప్రాంతమైన హార్సిలీ హిల్స్ లో దాదాపు 1000 మందితో మనం గురువారం యోగ నిర్వహించడం జరిగిందని, మన జిల్లాలో అత్యంత సందర్శనీయ ప్రాంతమైన హార్స్లీ హిల్స్లో యోగా కార్యక్రమం నిర్వహించడం ఆనందించదగ్గ విషయమన్నారు. అన్నమయ్య జిల్లాలో మొట్టమొదటి కార్యక్రమం మదనపల్లిలో మొదలు పెట్టి చిట్టచివరి ఈవెంట్ టూరిస్ట్ ప్రాంతం ఆయన హార్సిలీ హిల్స్ నందు జరుపుకుంటున్నామని, 21వ తారీకు రాయచోటిలో 5000 మందితో నిర్వహిస్తూనే మన జిల్లా వ్యాప్తంగా అన్ని



హ్యాబిటేషన్స్, అన్ని గ్రామాల్లో ఈనెల 21వ తారీకు ప్రత్యక్షంగా యోగ నిర్వ హించబోతున్నామని ఆరోజు వైజాగ్‌లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఆధ్వర్యం లో ప్రత్యక్షంగా అక్కడ ఐదు లక్షల మంది రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మందితో మనం యోగ నిర్వహించి, మన దేశం ప్రపంచానికి అందించినటువంటి అత్యంత ప్రాచీన మైన ఈ యోగా ప్రాముఖ్యతని తెలియ జేస్తూ ప్రపంచ రికార్డును స్థాపించ బోతున్నామన్నారు. ప్రజల నిత్యజీవితంలో యోగను భాగస్వామ్యం చేసుకోవాలని దాని ద్వారా శారీరక మానసిక ఆధ్యాత్మిక పరిణితి సాధించవచ్చన్నారు. ఇందులో భాగంగా మొదట ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై విద్యార్థి కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బి.కొత్తకోట, లావణ్య డాన్స్ అకాడమీ మదనపల్లి తదితరులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం యోగా శిక్షకుల ఆధ్వర్యంలో దాదాపు 45 నిమిషాలు పాల్గొన్న వారందరూ యోగాసనాలు వేయడం జరిగింది. ఈ యోగ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ జిల్లా ఉన్నతాధికారులు, యోగా గురువులకు, ఉద్యోగులకు, మండలం మొత్తం నుంచి వచ్చిన ఆయా గ్రామాల ప్రజలకి, ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఏడి సర్వేయర్ భరత్ కుమార్,జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, జి ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, తాసిల్దార్ భావజాన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎం ఈ ఓ రెడ్డి శేఖర్,మండల అధికారులు, డిఆర్డిఏ వెలుగు మహిళా సమాఖ్యలు, సంఘ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- భారత ప్రజాస్వామ్యానికి ఊపిరి యువతకు ప్రేరణ ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ**
**- సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వేణుగోపాల స్వామి**



**మదనపల్లి- సూర్య వాస్తవం, జూన్ 19:** మదనపల్లి పట్టణం స్థానిక బెంగళూరు బస్టాండ్ ఇందిరమ్మ సర్కిల్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మల్లెల పవన్ కుమార్ రెడ్డి ఆదేశాలు మేరకు అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వేణు గోపాల స్వామి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి తమ ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ప్రజా స్వామ్యా నికి ఊపిరి, యువతకు ప్రేరణ ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం, దేశ భద్రత, మహిళా సాధికారత, యువత అభివృద్ధికి బాసటగా నిలచారని పేర్కొన్నారు. దేశ ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ముందుకు సాగు తున్నారని కితాబు నిచ్చారు. దేశ రాజకీయాల్లో విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడుతున్న రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు నియోజకవర్గ ప్రజలందరికీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఆయన కు కలియుగ ఆరాధ్య దైవం శ్రీవారి ఆశీస్సులు, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించడంతో పాటు భారత దేశానికి ప్రధాని కావాలని ఆ భగవంతున్ని ప్రార్థించా మన్నారు. ఎపికి ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ దానికి కట్టుబడి ఉందన్నారు. 2029లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం తో పాటు రాహుల్ గాంధీ ప్రధాని మంత్రి కాబోతున్నారన్నారు. అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో భారతదేశం మరింత అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండ దండా అని పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ఇందుకు సర్వేల నివేదికలే అద్దం పడుతున్నా యని పేర్కొన్నారు. భారత రాజ్యాంగానికి భద్రత కావాలంటే రాహుల్ ప్రధాని కావాలన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి, శివరాం, నవీన్ కుమార్, ఘని, సాయి, నజీర్ ఖాన్, ప్రతాప్, వెంకీ, వెంకట శివ, కిట్టన్న తో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు



**కుప్పం- సూర్య వాస్తవం, జూన్ 19:** జాతీయ కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలను కుప్పం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు సమావేశమై రాహుల్ గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామని ఆ పార్టీ కుప్పం నియోజకవర్గ బాధ్యులు ఆవుల గోపి తెలిపారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుక సందర్భంగా ఆ పార్టీ నాయకులు కేకు కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజ కవర్గంలోని నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతోపాటు మున్సిపాలిటీ అధ్యక్షులు ఎన్ నిజాం, పి మునస్వామి, అధ్యక్షులు నంజప్ప, సుబ్రమణి, కృష్ణప్ప మండలం మైనార్టీ లీడర్ ఇర్ఫాన్ ఓబీసీ సెల్ ఎస్సీ సెల్ యూత్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా దాదాపీర్ కుమార్తె వివాహ వేడుకలు

**- వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ ఇన్‌చార్జి నిస్సార్ అహమ్మద్, కర్ణాటక అసెంబ్లీ మాజీ స్పీకర్ రమేష్ కుమార్, మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి**





**మదనపల్లి- సూర్య వాస్తవం, జూన్ 19:** సమాజ సేవలో నిరంతరం ముందుండే కేజే కూరగాయల మండి నిర్వహకులు దాదాపీర్ ఆత్మీయ ఆహ్వానం మేరకు కుమార్తె షేక్ మెహరోజ్ వివాహ వేడుకలకు మదనపల్లె నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ కు దాదాపీర్ సాదర స్వాగతం పలికారు. వివాహ వేడుక సందర్భంగా నూతన వధూవరులు షేక్ మెహరోజ్, షేక్ మహమ్మద్ అబ్దుల్లా సలాం లను నిస్సార్ అహమ్మద్ ఆశీర్వదించి, శు భాకాంక్షలు తెలియ జేశారు. కేజే కూర గాయల మండి యజమానులైన దాదాపీర్, ఖాజాపీర్ సోదరులు మదనపల్లె ప్రజలకు సుపరిచితులు కావడంతో పెద్ద సంఖ్యలో వారి సన్నిహితులు, శ్రేయోభిలాషులు, రైతులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ దాదాపీర్, ఖాజాపీర్ చేసే సేవలు అమోఘమని కితాబునిచ్చారు. ఈ వివాహ వేడుకలు కర్ణాటక అసెంబ్లీ మాజీ స్పీకర్ రమేష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మనూజ, వేణుగోపాల్, దాబా రమేష్, ఈశ్వర్ నాయక్, శంకర్ నాయక్, లియాకత్ అలీ, మహేష్ కొత్తపల్లె, మహేష్ గ్రానైట్, శ్రీకాంత్, చెన్నా, సాదిక్, యాసిన్, జబ్దాబుల్లాలు పాల్గొన్నారు.

# 14వ రోజు సమ్మెలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

**- గాంధీజీకి వినతి పత్రం అందజేత**



**మదనపల్లి- సూర్య వాస్తవం, జూన్ 19:** 14వ సమ్మెలో భాగంగా మదనపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి జాతిపిత గాంధీ జీకి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు.. రాష్ట వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీ రింగ్ కార్మికులుశాంతియుతంగా నిరసన తెలుపుతున్నారని అందు కోసం శాంతి యుత స్వాతంత్ర్య సమరయోధుడు అయిన గాంధీ జీకి వినపత్రం ఇచ్చి తమ సమస్యలను చెప్పుకున్నామని తెలిపారు.. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తెలియ జేశారు. సమాన పనికి సమాన వేతనం, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, కార్మికులకు సంక్షేమ పథకాలు అందజేయాలని తెలియజేశారు. ఇలా తమ డిమాండ్‌లు నెరవేర్చకపోతే 22 నుంచి మెరుపు సమ్మెకు దిగుతామని జేఏసీ నాయకులు చెప్పారు.. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎస్ కె రెడ్డప్ప, బాబు, నాగరాజు, గోపాలకృష్ణ, ఎంఎస్ కన్నయ్య, సజాద్, కుమార్‌లు కార్మికులు పాల్గొనారు.

# డ్రోన్లతో నిఘా పెంచిన అనంత పోలీసులు

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 19:** అనుమానాస్పద కదలికలను గుర్తించడం, చట్టవిరుద్ధమైన సమావేశాలను నిరోధించడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని అరికట్టడం'పై దృష్టి సారించి, మారుమూల ప్రాంతాలను విస్తృతంగా పర్యవేక్షించడానికి పోలీసులు డ్రోన్‌లను ఉపయోగిస్తున్నారు. అనంత పురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శివారు ప్రాంతాలు నిర్మానుష ప్రదేశాల క్షుణ్ణంగా డ్రోన్ల ద్వారా పరిశీలించి అసంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేశారు.





## 16వ రోజు అర్థ నగ్న పదర్శనతో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె



**మదనపల్లి- సూర్య వాస్తవం, జూన్ 19:** 16వ రోజు సమ్మెలో భాగంగా మదనపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు మోకాళ్ళ మీద నిలబడి అర్థ నగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ సమ్మె కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎంఎస్ కన్నయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలలో 45 రోజులు గా శాంతియుత సమ్మె నిరసన చేస్తున్న ప్రభుత్వం ఏమి పట్టనట్టు వ్యవహరిస్తోంది అని సమాన పనికి సమాన వేతనం టెక్నికల్ 29200 నాన్ టెక్నికల్ 24500 లు ఇవ్వకుండా మా సమస్యలను పరిష్కరించకుండా మా న్యాయమైన డిమాండ్లను తీర్చలేదని వాపోయారు.. మా వేతనాలు తక్కువగా ఉన్న మాకు వచ్చే సంక్షేమ పథకాలు కూడా ఇవ్వకుండా కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందని తెలిపారు.. వెంటనే ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్లను తీర్చకపోతే రాష్ట వ్యాప్తంగా 22 వ తేదీ నుండి సమ్మె ఉధృతం చేసి, తాగు నీరు, వీధి దీపాలు, పూర్తి స్థాయిలో నిలిపి వేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఇంజనీ రింగ్ కార్మిక జేఏసీ నాయకులు ఎస్ కె రెడ్డప్ప, నాగరాజు, బాబు గోపాలకృష్ణ, సజాద్, కుమార్, మహేష్, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు..

## మాజీ ఎంపీ నెలవల సూచనలతో నియోజకవర్గ అభివృద్ధి

- అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ
- రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం
- టిడిపి బడుగు బలహీన వర్గాల ప్రజల పార్టీ
- నాయకులకు కార్యకర్తలకు అండగా ఉండే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.
- టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి



**నాయుడుపేట - సూర్య వాస్తవం, జూన్ 19:** తన తండ్రి మాజీ ఎంపీ, సూళ్లూరు పేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం సారథ్యంలో ఆయన అందిస్తున్న సూచనలు,సలహాల తోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌ల సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకట రమణారెడ్డి అన్నారు. గురువారం ఆయన స్వర్ణకెరటాలు ప్రతి నిధితో మాట్లాడారు.ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఇప్పటికే 251 కోట్ల రూపా యలతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టారని తెలియ జేశారు. నియోజకవర్గ తొలి మహిళ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించి రికార్డు సృష్టించిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తన తండ్రి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అడుగుజాడల్లో నడుస్తూ సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి బాటలు వేస్తున్నారని కొనియాడారు .ఏడాది పాలనలో నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి పనిలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ విజయం సాధించారని తెలిపారు.

సూళ్లూరుపేట పట్టణంలో జరిగిన పక్షుల పండుగ తోపాటు నాయుడుపేట స్వర్ణముఖి నది ఏటి పండుగలను విజయ వంతంగా నిర్వహించారు అని తెలిపారు. అలాగే 8 ఏళ్లుగా అర్ధాంతరంగా నిలిచిపోయిన శ్రీ హజరత్ అమీర్ షావలి గందోత్సవాన్ని ఇరు వర్గాలతో చర్చించి తన తండ్రి నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యం లో ఉరుసు కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించి, పట్టణ ప్రజలను అబ్బుర పరిచారని అన్నారు. అలాగే ఈనెల 21వ తేదీ జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నియోజ కవర్గంలో విజయవంతం చేయడం కోసం అధికారులను సమయత్వం చేస్తూ నియోజకవర్గంలోని పలుచోట్ల యోగా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను ప్రోత్స హిస్తున్నారని తెలియజేశారు.

నియోజ కవర్గంలో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడం కోసం ప్రతి శుక్రవారం సూళ్లూరుపేట పట్టణంలోని తన క్యాంపు కార్యా లయంలో ఎమ్మెల్యే ప్రజా వేదిక కార్యక్రమాలు నిర్వహించి, తనకు అందిన సమస్యల అర్జీలను అధికారుల దృష్టికి తీసుకుపోయి వెంటనే పరిష్కరి ంచేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.ప్రజా సమస్యలను స్వయంగా తెలుసు కోవడం కోసం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ గుడ్ మార్నింగ్ సూళ్లూరుపేట,గుడ్ మార్నింగ్ నాయుడుపేట కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి గడపకు వెళ్లి సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరి ంచాలని అధికారులకు సూచిస్తున్నారని, మహిళా ఎమ్మెల్యేగా గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ వారి సమస్యలను తెలుసుకొని అక్కడ కక్కడే పరిష్కరించేలా అధికారు లను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. తండ్రి బాటలో నడుస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కూటమి నాయకులందరినీ కలుపుకొని పోతూ... వారందరి సహకారంతో సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తెలిసిందేందుకు తన వంతు కృషి చేస్తున్నారని టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి తెలియజేశారు.

## శ్రీరామ్ చిట్స్ డిఎం దౌర్జన్యం

- వ్యాపారి భర్త ఆత్మహత్యాయత్నం
- శ్రీరామ్ చిట్స్ వేధింపులు
- వ్యాపారి కుటుంబంలో విషాద ఛాయలు



**పెళ్లకూరు - సూర్య వాస్తవం, జూన్ 19:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో ఓ టిఫిన్ సెంటర్ నడుపుతున్న వ్యాపారి కుటుంబంలో ఆర్థిక వేధింపులు విషాదాన్ని మిగిలించాయి. బుధవారం శ్రీరామ్ చిట్స్ అండ్ లోన్స్ డి.ఎం. జై కృష్ణ, టిఫిన్ సెంటర్ వద్దకు వచ్చి దౌర్జన్యంగా ప్రవర్తించిన ఘటన సంచలనంగా మారింది.వివరాలు ఇలా ఉన్నాయి.. ఓ టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు గతంలో శ్రీరామ్ చిట్స్ నుండి లోన్ తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇటీవల అనారోగ్య సమస్యలతో అతను మూడు నెలలుగా వ్యాపారం ఆపి ఉండటంతో, అప్పు చెల్లించలేకపోయాడు. ప్రస్తుత ఆర్థిక స్థితిని బట్టి పది రోజుల్లో మొత్తాన్ని కడతానని చెప్పినప్పటికీ, డిఎం జైకృష్ణ ఒప్పుకోలేదు. బుధవారం టిఫిన్ సెంటర్ వద్దకు వచ్చి, ప్రజల ముందు అసభ్య పదజాలంతో మాట్లాడుతూ, "లోన్ కట్టకపోతే ఇక్కడినుంచి కదలను" అంటూ బెది రించాడు.వేధింపులకు మనోభావాలు దెబ్బతి నడంతో ఆ ఘటనకు మనస్థాపానికి గురైన వ్యాపారి భర్త శ్రీను గన్నేరు పప్పు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతన్ని కుటుంబ సభ్యులు వెంటనే సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్టు సమాచారం. **స్థానికుల ఆగ్రహం:** ఈ దురుసు ప్రవర్తనపై స్థానికులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారిగా వ్యాపార ప్రాంగణంలోకి వచ్చి ఈ విధంగా బెదిరించడం తగదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. బాధిత కుటుంబానికి మానసికంగా, ఆర్థికంగా మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

## అమ్మన్ ట్రే రహదారి వివాదంపై
# అధికారుల స్పందన ఎక్కడ ?



**పెళ్లకూరు - సూర్య వాస్తవం, జూన్ 19:**
మండలంలోని శిరసనం బేడు పంచాయితీ పరిధిలో ఉన్న అమ్మన్ ట్రే పరిశ్రమకు వెళ్లే దారికి అడ్డంగా గోడను కట్టి దారిని మూసివేయడంతో కంపెనీకి వెళ్ళే వాహనాలకు వేరే దారి లేక గ్రామంలో ఉన్న దారి గుండా రాకపోకలు సాగిస్తుండడంతో అసలు వివాదం మొదలైంది. ఊరి మధ్యలో ఉన్న దారి గుండా ఈ భారీ వాహనాలు పోవడం వల్ల రోడ్డుకి ఇరువైపులా నివాసం ఉంటున్న వారు ఇబ్బంది పడుతున్నారు.ఈ వాహనాల నుండి వెలువడే పొగ దుమ్ము ధూళి శబ్దాల కారణంగా చాలా ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు అంతేకాకుండా రోడ్డుకు ఆనుకుని పాఠశాలలు ఉండడంతో పిల్లలు స్కూల్ కి వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ఏదైనా ప్రమాదం జరుగుతుందేమోనని తల్లిదండ్రులు భయప డుతు న్నారు. ఈ విషయంపై అధికారులు ఎటు తేల్చక పోవడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు దీనిపై వివాదంలో ఉన్న భూమి యొక్క యజమాని అయినా వేలూరు మురళీకృష్ణారెడ్డిని వివరణ కోరగా సర్వేనెంబర్ 149-3 నందు ఒక ఎకరం 95 సెంట్లు మా పిత్రార్జితం అని ఫ్యాక్టరీ నిర్మాణ సమయంలో ఆ కంపెనీ మేనేజర్లు మా దగ్గరకు వచ్చి అర్హత కలిగిన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని అంతేకాకుండా యాజమాన్యంతో మాట్లాడి రోడ్డుకి ఇచ్చిన భూమికి కాంపెన్సేషన్ కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ప్రజలకు నిరుద్యోగులకు మేలు కలుగుతుందని భావించి కొన్ని సంవత్సరాల తరబడి దారి ఇవ్వడం జరిగిందని అయితే కంపెనీ యాజమాన్యం మాట తప్పి లోకల్‌గా ఉన్న వారికి కాకుండా బయట నుంచి వచ్చిన వారికి ఉద్యోగాలు కల్పించిందని కంపెనీ నియమాలు ప్రకారం కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని మా భూమికి ఇస్తామన్న పరిహారం కూడా ఇప్పటివరకు ఇవ్వలేదని ఈ దారికి ఇచ్చిన భూమి మా ఉమ్మడి కుటుంబ ఆస్తి కావడంతో మా కుటుంబ సభ్యులు ఒప్పుకోకపోవడంతో మా పొలంలో ఉన్న దారికి అడ్డంగాగోడ కట్టి వాహన రాకపోకలను నిలిపివేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వము అధికారులు వెంటనే స్పందించి ఏదో ఒక పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు

## హిందూ స్మశాన వాటిక పనులు పరిశీలించిన తాడిపత్రి ఎమ్మెల్యే





**తాడిపత్రి- సూర్య వాస్తవం, జూన్ 19:** తాడిపత్రి హిందూ స్మశాన వాటికలో జరుగుతున్న పనులను పరిశీలించిన తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి రజక టీడీపీ నాయకుడు అశోక్ మాతృమూర్తి గత కొన్ని రోజుల క్రితం మృతి చెం దారు. విషయం తెలుసుకున్న జెసి అష్మిత్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామ ర్శించారు. అలాగే తాడిపత్రి పట్టణం రైల్వే స్టేషన్ జూటూరు కాలనీలో పర్య టించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

## 6వ వార్డు టీడీపీ వార్డు సభ్యుల నూతన కమిటీ ఎంపిక



**కదిరి - సూర్య వాస్తవం, జూన్ 19:** పట్టణంలోని ఆరవ వార్డు తెలుగుదేశం పార్టీ వార్డు కమిటీ నియామకాన్ని కదిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్' అధ్యక్షతన వార్డు ఇంచార్జ్ జి.చైతన్య' నేతృత్వంలోనూతన కమిటీ ఏర్పాటు ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ కమిటీ సభ్యులుగా 6వ వార్డు పార్టీ ఎన్నికల కమిటీ పార్టీ అధ్యక్షునిగా చల్లా నరసిం హనాయుడు (బండల నాయుడు), ఉపాధ్యక్షులుగా ఐ.చెన్నకేశవులు, పి నౌషాద్ ప్రధాన, కార్యదర్శిగా చల్లా వెంకటరమణ, ట్రెజరర్‌గా సురేంద్ర, కార్య నిర్వహణ కార్య దర్శులుగా బాబా ఫక్రుద్దీన్, కె వెంకటరమణ, ఎస్ మైనుద్దీన్, కార్యదర్శులుగా దేరంగుల రమణయ్య చిన్న ఆంజనేయులు, ఈ.శ్రీనివాసులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు మాబు పఠాన్ చెల్లా శ్రీనివాసులు తదితర ముఖ్య నాయకులు పాల్గొని కమిటీని ఏర్పాటు చేశారు.

## రెహనా స్కూల్ విద్యార్థులకు యోగా శిక్షణ



**గుత్తి - సూర్య వాస్తవం, జూన్ 19:** గుత్తి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా నిర్వహించబోతున్న మెగా ప్రపంచ యోగా దినోత్సవం జూన్ 21 మహోత్సవంలో భాగంగా గుత్తి ఆర్.యస్ యందు రెహనా స్కూల్ యందు విద్యార్థులకు శిక్షణ పొందిన యోగా ట్రైనర్లుగా సచి వాలయ సిబ్బందిచే యోగాంధ్ర శి క్షణలు నిర్వ హించదమైనదని మున్సిపల్ కమీషనర్ జబ్బార్ మియా తెలియ జేశారు. ఈ సందర్భంగా కమీషనర్ యోగా ట్రైన ర్లు ఆరోగ్యపరమైన యోగాసనా లు తెలియజేశారు.

స్కూల్ పిల్లల మేధో శక్తికి, చురుకుగా చదువును అర్థం చేసుకోవుటకు ఉదయవేళ ల్లో తీరిక ఆసమయంలో సులభ రతమైన యోగాసనాలు తెలియజేశారు. ఈ నెల 21వ తేదీ నాడు మెగా యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయుటకు అందరూ సహకరించాలని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాంబాబు, స్కూల్ ఉపా ధ్యాయ సిబ్బంది, స్కూల్ సిబ్బం ది,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నా రు.

## తల్లికి వందనంలో నిబంధనాలు...తొలగింపు




**నెల్లూరు- సూర్య వాస్తవం, జూన్ 19:** ఏపీలోతల్లికి వందనం పథకం సందడి నెలకొంది. బ్యాంకులు రద్దీగా మారుతున్నాయి. ఇంకోవైపు వస్తువుల కొనుగోలుతో మార్కెట్లు కూడా కిటకిటలాడుతున్నాయి. ఈ నెల 12న విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యింది. అదే రోజు తల్లికి వందనం నిధులను విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. తల్లుల ఖాతాలలో నిధులు జమ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా సందడి నెలకొంది. అయితే డబ్బులు ఖాతాలలో పడని వారు లబో దీపం అంటున్నారు. తమనెందుకు లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించారంటూ గ్రామ సచివాలయ సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. అయితే వీరేరంతా నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్తు వినియోగించారని చెబుతుండడంతో షాక్ కు గురవుతున్నారు. అయితే తాము అంత విద్యుత్ వాడలేదని వారు చెబుతున్నారు. అటు నుంచి అటే విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి ఆరా తీస్తున్నారు. అయితే అనర్హుల జాబితాలో ప్రతి మండలం నుంచి వేలాదిగా ఉండడంతో వారు మండల కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం పథకానికి సంబంధించి ఖాతాలో సొమ్ము పడినవారు సంతోషంగా ఉన్నారు. పడని వారు మాత్రం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. ముందుగా స్థానిక సచివాలయాల్లో ఆరా తీస్తున్నారు. విద్యుత్ వినియోగం అధికం గా ఉందన్న సమాధానం రావడంతో మండల విద్యుత్ కార్యాలయాల వద్దకు వెళ్తున్నారు. తమ కరెంట్ బిల్లు తక్కువగా వచ్చినా.. ఎందుకు ఎక్కువగా చూపారంటూ నిలదీస్తున్నారు. తాము వాడిన విద్యుత్ వినియోగానికి సంబంధించి స్టేట్మెంట్ కోరుతున్నారు. అయితే అది తమ చేతిలో లేదని.. కేవలం 6 నెలలు మాత్రమే స్టేట్ మెంట్ ఇవ్వగలమని తేల్చి చెబుతున్నారు.

అయితే సచివాలయ సిబ్బంది మాత్రం 12 నెలల స్టేట్మెంట్ అడుగుతున్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది ఈ కారణంతోనే తల్లికి వందనం పథకానికి దూరం కావడంతో.. ప్రభుత్వానికి భారీగా ఫిర్యాదులు వెళ్లాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పునరాలోచనలో పడిరది. సచివాలయాల్లో ఫిర్యాదుల విభాగానికి వినతులు ఇచ్చుకోవాలని సూచించింది.ఈనెల 20 వరకు ఫిర్యాదు చేసుకోవచ్చు. 21 నుంచి 28 వరకు ఫిర్యాదులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారు. అప్పుడు అర్హత సాధిస్తే అర్హుల జాబితాలో పేరు చేర్చుతారు. ఈనెల 30న సచివాలయాల్లో అర్హుల జాబితాను ప్రదర్శిస్తారు. జూల్కై 5న లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తారు. అయితే విద్యుత్ వినియోగానికి సంబంధించి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడం, ప్రతిపక్షాలకు ఇది ప్రచార అస్త్రంగా మారడం, గతంలో వైసిపి ఇదే నిబంధనను తెరపైకి తేగా అప్పట్లో వ్యతిరేకించడం? వంటి కారణాలతో ప్రభుత్వం ఇప్పుడు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విద్యుత్ వినియోగానికి సంబంధించి అనర్హులను అర్హులుగా తేల్చి.. వారి ఖాతాల్లో నిధులు జమ చేసేందుకు నిర్ణయించినట్లు సమాచారం. ఈ విద్యుత్ వినియోగానికి సంబంధించి ఫిర్యాదులను పక్కన పెట్టాలని.. వారందరి ఖాతాల్లో నిధులు జమ చేస్తామని సచివాలయాలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం దీనిపై ప్రకటన చేసే అవకాశం ఉంది.

## జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్‌ని కలిసిన జనసైనికులు



**పామిడి - సూర్య వాస్తవం, జూన్ 19:** అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, అహుడా చైర్మన్ టిసీ వరుణ్ ని గురువారం అహుడ చైర్మన్ కార్యాలయములో పామిడి జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పామిడిలో జనసేన పార్టీ గత కొద్ది రోజులు ఉండి పార్టీకి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తుంటే కొంతమంది పార్టీలో ఉన్నవారు మాకు తెలియకుండా మీరు చేస్తే ఎలా ఏదైనా మాకు చెప్పే చేయాలని హుక్కుమ్ జారీ చేస్తున్నారని పా మిడి మండల జనసైనికులు జిల్లా అధ్యక్షుడికి సమస్యలు తెలియజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు టీ సి వరుణ్ మాట్లాడుతూ మీరు పార్టీ కోసం ఎవరైనా పని చేయొచ్చు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించింది. అందరి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలి. ఎక్కడైనా చిన్న చిన్న పొరపాటు ఉంటే మీరందరినీ కలిపి పార్టీ కోసం పనిచేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పామిడి మండల ప్రధాన కార్యదర్శి షేక్షావలి సంయుక్త కార్యదర్శి జమీర్ జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము, లాయర్ సతీష్, కత్రిమల సుబ్బు, సిద్ధ, చిన్న, అశోక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్వరాలపై విద్యార్థులకు అవగాహన




**సిద్ధవటం - సూర్యవాస్తవం, జూన్ 19:** మలేరియా వ్యతిరేక మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని టక్కోలు జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం పి. కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి అధ్యక్షతన మలేరియా జ్వరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ మలేరియా జ్వరాలు అపరిశుభ్రత ప్రాంతాలు ఉండే చోట దోమలు ఉత్పత్తి చెందుతుందన్నారు. దోమ కుట్టడం వల్ల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్య వంటి విష జ్వరాలు సోకుతాయన్నారు. మలేరియా జ్వరం వస్తే చాలా ప్రమాదమని, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి చుట్టూ చెత్త చెదారం నిలువలు లేకుండా చూడాలని దోమలు పుట్టకుండా, కుట్టకుండా, చాలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఆహారం తీసుకునేటప్పుడు చేతులను పరి శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ, లక్ష్మీనరసమ్మ, సూపర్వైజర్లు, మౌలాలి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



**సిద్దవటం - సూర్యవాస్తవం, జూన్ 19:** తన తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలల విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసినట్లు వంతాటిపల్లి మెయిన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ తన తల్లితో కలిసి వెలుగుపల్లి, జంగాలపల్లి, కమ్మపాలెం, వంతాటిపల్లి (మెయిన్) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు స్లేట్లు, స్లేట్ పెన్సిళ్లు, నోట్ బుక్స్, పెన్సిళ్లు, రబ్బర్లు, షార్పనర్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తన దైవస్వరూపమైన తండ్రి దూల్ల వెంకట సుబ్బారెడ్డి (రిటైర్డ్ ఎ.ఎస్.ఐ. ఆఫ్ పోలీస్) స్మరణార్థం విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేయడం జరిగిందన్నారు. గ్రామీణ విద్యార్థులకు తోడుగా, ప్రభుత్వ పాఠశాలల బలపరిచే చిన్న ప్రయత్నంలో భాగస్వాములవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.

## బదిలీపై వెళ్తున్న వెంకటరమణకు సన్మానం



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూన్ 19:** పత్తికొండ సబ్ ట్రెజరీ లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న వెంకటరమణకి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది, పత్తికొండ జేఏసీ సంఘ సభ్యులు సాయిబాబా రమేష్, నాగరాజు రంగస్వామి, పెన్షన్స్ అసోసియేషన్ టిఎంటి హుస్సేన్, ప్రతాప్, జయరాములు పెద్దయ్య శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంత కాలం ఇక్కడ చాలా క్రమశిక్షణ పట్టుదలతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించడం పత్తికొండ సబ్ ట్రెజరీ ఆఫీసుకు గర్వకారణమన్నారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.

## రేపు రాయచోటిలో
# యోగాంధ్ర నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి - సూర్య వాస్తవం, జూన్ 19:** ఈ నెల 21 న రాయచోటిలో, జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సబ్ కలెక్టర్లు ఆర్డిఓ మండల స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవోలు ఎమ్మార్వోలు తదితర అధికారులతో ఈ నెల 21 న జిల్లా వ్యాప్తంగా నిర్వహించబోయే యోగాంధ్ర కార్యక్రమం పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాను ప్రజల జీవితంలో భాగ స్వామ్యం చేసినప్పుడే యోగాంధ్ర కార్యక్రమం విజయవంత మైనట్లవుతుందన్నారు. నెల రోజులుగా యోగాంధ్రా కార్యక్రమం నిర్వహణలో అన్నమయ్య జిల్లా మొదటి స్థానంలో ఉందని అధికారులు మరియు సిబ్బంది వలనే ఈ విజయం సాధ్యమైందన్నారు. ఈనెల 21న రాయచోటిలో 5000 మందితో దేవాంతర కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రదేశాలలోయోగాకార్యక్రమాన్ని సం బంధిత స్పెషల్ అధికారులు, ఎంపీడీవోలు విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఆర్‌ఎంపి క్లినిక్‌ను సీజ్ చేసిన వైద్యాధికారులు



**శాంతిపురం - సూర్య వాస్తవం, జూన్ 19:** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఓ ఆర్ఎంపి వైద్యుడి బాగోతం బయటపడింది. ఎటువంటి ధ్రువపత్రాలు లేకుండా దర్జాగా వైద్యశాలను నడుపుతున్న ఆర్ఎంపి నిర్వాకంతో ఇటీవల ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఏడవమైలు గ్రామంలో ఇటీవల ఓ ఆర్ఎంపి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఒక వ్యక్తి ప్రాణాన్ని బలిగొన్నాడు. తెలిసీ తెలియని వైద్యంతో ప్రజలకు చికిత్సలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వైద్యం చేస్తూ డాక్టర్ గా చలామణి అవుతున్నాడు. ఇటీవల అదే గ్రామంలో స్థానికంగా టమోటా మండి నడుపుకుంటూ వ్యాపారం చేసుకుంటున్న వేలు అనే వ్యక్తికి ఇతను చికిత్స చేశాడు. ఆ వ్యక్తి ఇతని దగ్గర చికిత్స చేసుకొని ఇంటికి వెళ్లిన మరుక్షణమే గుండె నొప్పితో బాధపడుతూ ప్రాణాలు కోల్పో వడంతో ఈ ఆర్ఎంపి అక్కడి నుండి పరారయ్యాడు. దీంతో స్థానికులు కొద్దిరోజుల తర్వాత ఈ ఆర్ఎంపి పై పోలీసులకు, జిల్లా వైద్యాధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు జిల్లా వైద్యాధికారులు స్థానిక మండల వైద్యాధికారి తో విచారణ చేయించి అతని దగ్గర ఎలాంటి ధ్రువపత్రాలు లేవని ధ్రువీకరించుకొని సదరు అక్రమంగా నడుపుతున్న వైద్యశాలను గురువారం సీజ్ చేశారు. కాగా ఈ క్లినిక్ ను నడుపుతూ ఆర్ఎంపీ నని చెప్పుకుంటున్న సింగార వేలు పరారీలో ఉండడంతో పోలీసులు అతని కోసం గాలిస్తున్నారు, అతని దగ్గర ప్రాథమిక వైద్యం చేయడానికి సంబంధించిన ఎలాంటి ధృవపత్రాలు లేకపోవడంతో గురువారం రాళ్ళ బూదుగూరు పిహెచ్ సి డాక్టర్ శివ కుమారి తన సిబ్బందితో కలిసి సదరు క్లినిక్ ను సీజ్ చేస్తున్నామని ఇలాంటి నకిలీ వైద్యుల బారిన పడి ఎవరు వైద్యం చేయించుకోవద్దని, స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని ఆమె సూచించారు ఇలాంటి వారు ఎక్కడైనా వైద్యశాలలను ప్రారంభిస్తే తమకు తెలియజేయాలని ఆమె ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు దండపాణి, మొరసనపల్లి ఎంపీటీసీ ఆర్ముగం, ఎంఎస్పి నేత దేవరాజ్ మాదిగ, పిహెచ్ఎన్ జ్యోతమ్మ, సూపర్ వైజర్ ప్రభావతి, ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్త జయమ్మ, స్థానికులు పాల్గొన్నారు.



# బత్యాలతో రాజంపేట సీనియర్ టీడీపీ నేతలు భేటీ

**సిద్దవటం - సూర్య వాస్తవం, జూన్ 19:** రాజంపేట నియోజక వర్గంలో ఇటీవల జరుగుతున్న రాజకీయ పరిణామాలపై మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు తో గురువారం రాజంపేట నియోజకవర్గ సీనియర్ టీడీపీ నేతలు భేటీ అయ్యారు. రాజంపేట నియోజకవర్గంలో టీడీపీ అధిష్టానం ఇంచార్జిని నియమించక పోవడం వంటి రాజకీయ పరిస్థితులపై వారు బత్యాల తో చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో రాజంపేట టీడీపీ పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు అయిన పుత్తా రామచంద్రయ్య, భగవాన్ సహాయరెడ్డి, ఒంటిమిట్ట మండల సీనియర్ నాయకుడు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి కడితం రామ్మోహన్ నాయుడు, సుండుపల్లె మండల మైనారిటీ అధ్యక్షులు చాంద్ బాషా, సిద్దవటం మండల ఎస్సి సెల్ అధ్యక్షులు బాణాల హరి, మాధవరం టీడీపీ యూనిట్ నాగేంద్ర బాబు, సిద్దవటం టీడీపీ యూనిట్ ఇంచార్జి పుత్తా శివానంద, భాస్కర్ రెడ్డి, మంటపంపల్లి ప్రతాప్ రెడ్డి తదితర టీడీపీ శ్రేణులు హాజరయ్యారు.

## దళితులకు రక్షణ కల్పించండి

**- పీఎం రామాంజనేయులు**



**తాడిపత్రి - సూర్య వాస్తవం, జూన్ 19:** అనంతపురం జిల్లా కలెక్టర్‌ని ఏపీ ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షులు పిఎమ్ రామాంజనేయులు కలిసి జిల్లాలో దళితులకు రక్షణ కల్పించాలని. అలాగే దళిత నాయకులు కూడా రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు పీఎం రామాంజనేయులువినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ కోటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దళిత నాయకులపై దళిత మహిళలపై రోజురోజుకు దాడులు మితిమీరుతున్నాయని తక్షణమే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కు తెలియజేశారు.

## గుత్తి తహసీల్దార్‌గా పుణ్యవతి



**గుత్తి - సూర్య వాస్తవం, జూన్ 19:** గుత్తి మండల తహసిల్దార్‌గా పుణ్యవతి తహసిల్దార్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు చేపట్టారు. గుత్తి పనిచేస్తున్న ఓబులేసు విడపనకల్లు తహసిల్దారుగా బదిలీ అయ్యారు. పుణ్యవతి బుక్కరాయసముద్రం నుంచి గుత్తికి బదిలీపై వచ్చారు. ముందుగా తహసిల్దార్ ఓబులేసు పూల పుష్పము అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని రెవిన్యూ అధికారులు సిబ్బంది, సర్వేర్లు, ప్రజలు పూల పుష్పాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుణ్యవతి మాట్లాడుతూ మండలంలో ని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరి ష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు.

## పామిడిలో జేష్ఠ మాస అనఘాష్టమి వ్రతం



**పామిడి - సూర్య వాస్తవం, జూన్ 19:** పామిడి పట్టణంలోని అనఘాత్రేయ దత్త పీఠంలో గురువారం జేష్ఠ మాస అనఘాష్టమి వ్రతం ఆచరించారు. అష్టసిద్దులు ప్రాప్తికై వ్రతం ఆచరిస్తారు. లింగ, కుల బేధాలకు అతీతంగా వ్రతం ఆచరించారు. వ్రత తోరలు అందరు ధరించారు. "అనఘాష్టమి వ్రతం" అనంతరం మహా మంగళహారతి, తీర్థ ప్రసాద ప్రత్యేక వ్రత తోరం (రక్ష) భక్తులందరూ పాల్గొని శ్రీ దత్త సద్గురు, పూజ్య శ్రీ అప్పాజీ వారి అనుగ్రహాన్ని పొంది మీ అన్నీ కోరికలు, కార్యాలు దిగ్విజయంగా పూర్తి నెరవేరునని అర్చకుల అమరేంద్ర తెలియజేశారు. కార్యక్రమంలో భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పురుగుమందు తాగి డ్రైవర్ ఆత్మహత్యాయత్నం



**మదనపల్లె - సూర్య వాస్తవం, జూన్ 19:** పురుగు మందు తాగి డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన గురువారం పెద్ద మండ్యం మండలంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లి నియోజకవర్గం, పెద్దమండెం మండలం, కనకంటి వారిపల్లెకు చెందిన సాంబశివ (25) టెంపో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కుటుంబ సమస్యల కారణంగా జీవితంపై విరక్తి చెంది పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు బాధితున్ని వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి చికిత్సలు అందించారు. ఆరోగ్యం కుదుటపడలేదని మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు వెళ్లాలని రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )